# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 06 అక్టోబర్ 2024

Digital Edition


# శ్రీ వారి ప్రసాదం

## నాణ్యత లో రాజీ పడేది లేదు

ప్రజా గొంతుక డెస్క్ శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పూర్తి ప్రక్షాళన చేపట్టామని.. భక్తుల అభిప్రాయాన్ని తీసుకుంటామన్నారు. శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పూర్తి ప్రక్షాళన చేపట్టామని.. భక్తుల అభిప్రాయాన్ని తీసుకుంటామన్నారు. తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను శనివారం సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వకుళా మాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చన్నారు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని వివరించారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు.




## మానవత్వం చాటుకున్నా చంద్రబాబు



ప్రజా గొంతుక డెస్క్ మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి మానవత్వం చాటుకున్నారు. తమ నాయకుడితో ఫోటో దిగాలని ఎప్పటిమరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి మానవత్వం చాటుకున్నారు. తమ నాయకుడితో ఫోటో దిగాలని ఎప్పటి నుండో అనుకుంటున్న ఓ అభిమాని కోరికను తీర్చారు చంద్రబాబు. అంతేకాదు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అభిమాని వైద్య ఖర్చులకు ఐదు లక్షల ఆర్థిక సాయం కూడా ఆయన అందించారు. అయితే, వివరాల్లోకి వెళ్తే.. రేణిగుంటకు చెందిన పసుపులేటి సురేంద్రబాబు (30) మానసిక దివ్యాంగుడిగా జన్మించారు. దీనికి తోడు ఇటీవల లివర్ కేన్సర్ రావడంతో.. చంద్రబాబు అంటే సురేంద్ర బాబుకు చిన్నతనం నుంచే అంతులేని అభిమానం, అమితమైన ప్రేమ. ఇక, తాను ఎంతో ఇష్టపడే నాయకుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో చనిపోయే లోపు ఒక్కసారైనా ఫోటో దిగాలన్నది సురేంద్ర బాబు కోరిక. ఈ విషయం చంద్రబాబుకు తెలిసింది. దీంతో తిరుపతిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి వస్తున్న సమయంలో ఎయిర్ పోర్టుకు పిలిపించుకుని సురేంద్ర బాబుతో ప్రత్యేకంగా మాట్లాడి ఫోటో దిగారు. క్యాన్సర్ తో బాధపడుతున్నందున వైద్య ఖర్చులకు 5 లక్షల రూపాయలను ఏపీ ప్రభుత్వం తరపున సాయం అందించారు.

# ధరణి స్థానంలో "భూమాత"




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ధరణి ప్లేస్లో భూమాత పోర్టల్ రానుంది. అతి త్వరలోనే భూమాత పోర్టల్ను అందుబాటులోకి తెస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికే రోల్ మోడల్గా భూమాత ఉండబోతోందన్నారు పొంగులేటి. తెలంగాణలో ధరణి ప్లేస్లో భూమాత పోర్టల్ రానుంది. అతి త్వరలోనే భూమాత పోర్టల్ను అందుబాటులోకి తెస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికే రోల్ మోడల్గా భూమాత ఉండబోతోందన్నారు పొంగులేటి. ధరణి సమస్యలకు చెక్ పెట్టేలా.. అందరికి భద్రత కల్పిస్తూ భూమాత రానున్నట్లు వెల్లడించారు. ధరణి మాడ్యుల్స్, టెక్నికల్ ఇబ్బందులు లేకుండా భూమాత పోర్టల్ తీసుకురానుంది రేవంత్ సర్కార్. ఇప్పటివరకూ ఒక్కసారి అప్లికేషన్ తిరస్కరణకు గురైతే, అప్పిలేట్ అవకాశం లేకుండా సివిల్ కోర్టుకు వెళ్లాల్సి ఉండేది. అయితే, కొత్త చట్టంలో ఈ విధానానికి చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవస్థను కూడా ఆన్లైన్ లో చేపట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. గత ప్రభుత్వం హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్ట సమస్యలు ఉన్నాయని గుర్తించిన రేవంత్ ప్రభుత్వం.. వాటి పరిష్కారంపై దృష్టి సారించింది. ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై ప్రత్యేక కమిటీ వేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. సవరణలపై కొత్త సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నారు

# నాగార్జునకు ఊహించని షాక్



ప్రజా గొంతుక డెస్క్ సినీ హీరో అక్కినేని నాగార్జునకు ఊహించని షాక్ తగిలింది. ఆయనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న తమ్మిడికుంట చెరువును కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించిన నాగార్జునపై కేసు నమోదు చేయాలని 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును లీగల్ ఒపీనియన్ కు పంపించిన మాదాపూర్ పోలీసులు తాజాగా నాగార్జునపై కేసు నమోదు చేశారు. తుమ్మిడికుంట చెరువులో 3 ఎకరాల భూమిని కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ ను నాగార్జున కట్టారనే ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా కూల్చేసింది. మరోవైపు, నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమ రేపిన సంగతి తెలిసిందే. ఆమెపై నాగార్జున క్రిమినల్, పరువునష్టం కేసు వేశారు. ఈ నేపథ్యంలో, నాగార్జునపై కేసు నమోదు కావ గమనార్హం.

# టాలీవుడ్ నటులపై

## మంత్రి పొన్నం ఆగ్రహం



ప్రజా గొంతుక డెస్క్ తెలుగు నటులపై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంత్రి కొండా సురేఖతన కామెంట్స్ వెనక్కి తీసుకున్నాక కూడా చిత్ర పరిశ్రమకు సంబంధించిన కొందరు ప్రముఖులు స్పందించడం కరెక్ట్ కాదని అన్నారు. టాలీవుడ్ నటులపై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కొండా సురేఖ క్షమాపణలు చెప్పిన నటి సమంత విషయంలో ఇంకా ఎందుకు చర్చ పెడుతున్నారు. కొండా సురేఖపై ట్రోలింగ్ జరిగినప్పుడు కూడా టాలీవుడ్ ఇలాగే స్పందించాల్సింది. బీసీ మహిళ ఒంటరి అనుకోవద్దు. ఆమెకు మేం అండగా ఉంటామని పొన్నం అన్నారు. మంత్రి తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నాక కూడా చిత్ర పరిశ్రమకు సంబంధించిన కొందరు ప్రముఖులు స్పందించడం కరెక్ట్ కాదని అన్నారు. ఎవరైనా వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన చేశారు అంటే.. అక్కడితో ఇక ఆ సమస్య ముగిసినట్లే అని వెల్లడించారు. రాష్ట్రంలో పది నెలల పాలన సక్సెస్‌పై శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండూ ఒకటే అని ఆరోపించారు. ప్రభుత్వంపై కుట్ర పూరితంగా ఒకరి తర్వాత ఒకరు విమర్శలు, ఆందోళనలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల కోసం మొన్న బీజేపీ ఆందోళన చేస్తే.. ఇవాళ బీఆర్ఎస్ ఆందోళన చేస్తోందని ఎద్దేవా చేశారు. వరదల వల్ల రూ.10 వేల కోట్ల నష్టం జరిగితే.. కేంద్రం రూ.400 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డిపై

## పరువు నష్టం దావా వేస్తా



ప్రజా గొంతుక డెస్క్ దిక్కుమాలిన మాటలు, రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. దిక్కుమాలిన మాటలు, రోతపుట్టించే. మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు.

# జిన్నారం శివాలయ స్లాబ్ నిర్మాణానికి మూడు లక్షల విలువైన రెడీమిక్స్ కాంక్రీట్ అందజేసిన

బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 05



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడుతున్న శివాలయం స్లాబ్ నిర్మాణానికి సుమారు మూడు లక్షల రూపాయల విలువైన కాంక్రీట్ తన స్వంత నిధులతో అందజేసిన కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలకు తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని వెల్లడించారు ఆలయ కమిటీ సభ్యులు మరియు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు

# అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న మహిళకి ఆర్థిక సాయం అందించిన కేజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 05



సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో పోచమ్మ బస్తికి చెందిన పూజా దేవి వయసు 24 సంవత్సరాలు తన భర్త వదిలేయడంతో తన తల్లి ఆమె జివిస్తున్నారు గత నెల రోజులుగా ఆరోగ్యం బాగాలేక వాళ్లకు ఎవరూ లేకపోవడంతో కాలనీవాసులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి దృష్టి కి తీసుకువచ్చరు పూజాదేవికి బాగాలేదు సార్ నెల రోజులుగా వాళ్లకి ఎవరూ లేరు మీరు ఏదైనా సహాయం చేయమని కోరగా ఆది విన్న తర్వాత ఆనంద్ కృష్ణారెడ్డి లోకల్ డాక్టర్ని అడగడం జరిగింది అమెకు లివర్ ప్రాబ్లం ఉన్నట్టుంది సార్ అని చెప్పడంతో 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించడం జరిగింది ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది కాలనీవాసులు నిజంగా మీరు మాకు దేవుడు సార్ మీరు మా కుటుంబ సభ్యుడిగా ఆదుకుంటున్నారు మీ మేలు ఎప్పుడు మర్చిపోలేము అని కాలనీవాసులు అన్నారు ఆనంద్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునే వాడే నాయకుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను నా వంతుగా ఏదో ఒక సాయం చేస్తూనే ఉంటాను ఏ కూలం అయిన సరే ఏ మతాం వారూ అయినా సారే నేనూ అందుకుంటాను అని అనంద్ క్రిష్ణ రెడ్డీ అన్నారు

# యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయపు మార్గాల వైపు పయనించడం హర్షణీయం

హోటల్ మరియు రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన
నీలం మధు ముదిరాజ్
ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 05



అంతకముందు టీపీసీసీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి మరియు గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు ప్రతాప్ రెడ్డి గుమ్మడిదలలో మర్యాదపూర్వకంగా భేటీ అయి పలు విషయాలపై చర్చించడం జరిగింది యువత ఉద్యోగం ఒకటే కాకుండా సొంతంగా స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకుని ఆదాయం పొందే విధంగా నూతన వ్యాపారాలు ప్రారంభించడం హర్షినియమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారుగుమ్మడిదల మండలం బొంతపల్లి కామన్ వద్ద దోమడుగు గ్రామానికి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు భరత్ శెట్టి రాఘవేంద్ర భవన్ హోటల్ మరియు నాగరాజు నూతన రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయపు మార్గాలు ఎంచుకోవడంతో తమ కాలమీద తామే నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు భారత్ శెట్టి మరియు నాగరాజు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమలవాసు నర్సింలు గారెల మల్లేష్ తుడుం శ్రీనివాస్ రవి చారి నర్సింలు వెంకటేష్ శంకర్ బిక్షపతిరెడ్డి వీరేష్ అశోక్ హుస్సేన్ మోసిన్ సురేష్ శేఖర్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తధితరులు పాల్గొన్నారు

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎం డి ఆర్ ఫౌండేషన్


ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 05



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో సమాజ సేవ పట్ల నిత్యం తమదైన శైలిలో నిర్వహిస్తున్నటువంటి ఎం డి ఆర్ ఫౌండేషన్ ఈరోజు ఇంకో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు పటాన్చెరువు పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో కిందపడి ఉండడాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించగా అతని గురించి విచారించగా అతనికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించడం జరిగింది

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి



ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. జర్నలిస్టులు రాసిన కథనాలను ప్రభుత్వంపై విమర్శలుగా భావించి ఆయా జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని సూచించింది. అలా చేస్తే అది భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని పేర్కొన్నది. అదేవిధంగా జర్నలిస్ట్ అభిషేఖ్ ఉపాధ్యాయ్‌ను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ మంజూరు చేసింది.

# హాలియా పురపాలక సంఘం కార్యాలయంలో

## కీర్తిశేషులు మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:అక్టోబర్ 05:
నాగార్జున సాగర్ నియోజక వర్గం:షేక్ షాకీర్:హాలియా




ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కీర్తిశేషులు గడ్డం వెంకటస్వామి మాజీ కేంద్ర మంత్రి యొక్క జన్మదిన వేడుకలు పురపాలక సంఘం హాలియా కార్యాలయ సమావేశం మందిరం నందు తేదీ 5 .10. 2024న ఉదయం 11 గంటలకు జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో.మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, వైస్ చైర్ పర్సన్ యొక్క సలహాదారులు పిల్లి ఆంజనేయులు,ఆర్వో శ్రీధర్ రెడ్డి,మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# చర్ల మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా తోటపల్లి రమణ (నాయి)

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నాయి బ్రాహ్మణ హక్కులపై సమస్యలపై నాయి బ్రాహ్మణ కేటాయించిన కేటాయించిన బడ్జెట్ బి సి రిజర్వేషన్లు అంశాలపై సాధించుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా పదవి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం నాయి బ్రాహ్మణ సమస్యలపై పోరాడుతానని నాయి బ్రాహ్మణుల అభివృద్ధికై పాటుపడతానని ఆయన అన్నారు. హిందూ సమాజంలో ఉన్న బ్రాహ్మణులు విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఇతర కీలక వనరులపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారని,తద్వారా వారి ఆధిపత్యాన్ని కొనసాగించడం మరియు అట్టడుగు కులాలను అణచివేయడం ఒక ప్రాథమిక కారణం. రాజకీయ మరియు సామాజిక ఉద్యమంగా ఉన్న బ్రాహ్మణుల మధ్య సాంస్కృతిక మరియు భాషాపరమైన తేడాలను ఎత్తిచూపడం ద్వారా ఈ బ్రాహ్మణ వ్యతిరేక సెంటిమెంట్‌లో గణనీయమైన పాత్ర పోషించింది. రాజకీయ మరియు ఆర్థిక రంగాలలో తమకు తగిన ప్రాతినిధ్యం లేదని భావించే అట్టడుగు కులాలు ఎదుర్కొంటున్న పేదరికం మరియు బహిష్కరణ మరొక అంశం. ఇది సామాజిక న్యాయం కోసం పెరుగుతున్న డిమాండ్ కావున శతాబ్దాలుగా అమలులో ఉన్న కుల ఆధారిత క్రమానుగత వ్యవస్థ యొక్క తిరస్కరణకు దారి తీస్తుంది కావున ఇక మీదటైనా తెలంగాణ గవర్నమెంట్ నాయి బ్రాహ్మణ గుర్తించి నాయి బ్రాహ్మణ సమస్యలపై హక్కులకై నాయి బ్రాహ్మణులకు మాట్లాడే సట్టసభల్లోఅవకాశం కల్పిస్తారని నాయి బ్రాహ్మణ బీసీ సంఘం మండల అధ్యక్షులు తోటపల్లి రమణ ప్రభుత్వాన్ని కోరారు.

# కోతులను బంధించి గ్రామస్తుల అవస్థలు తీరుస్తున్న నవీన్ గుప్తా.

మండల ప్రజల సంక్షేమం కోసం, అహర్నిశలు ప్రజాసేవలో, శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 05:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో కోతులు మందలు మందలుగా వచ్చి ఇండ్ల మీద వచ్చి మహిళలు, పిల్లలు, వృద్దులను గాయపరుస్తున్న విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,వారి తల్లితండ్రులైన కీ"శే" సర్గీయ్య పులిమామిడి అంజమ్మ మల్లేశం దంపతుల జ్ఞాపకార్థం తన సొంత డబ్బులు రెండు లక్షల యాబై వేల రూపాయలు వెచ్చించి కోతులను బంధించే వాహనాన్ని తయారు చేయించారు . కాంగ్రెస్ నాయకులు , పిఎస్జీ యువసేన సభ్యులు , గ్రామస్తుల సహకారంతో రోజువారీగా బోను లోకి వచ్చిన కోతులను బంధించి వారాల గణేష్ నాయకత్వంలో పరిసర అడవి ప్రాంతంలోకి తీసుకువెళ్లి విడిచిపెట్టడం జరుగుతున్నది నవీన్ గుప్తా గమాట్లాడుతూ రోజువారీగా కోతులను బంధించి అటవీ ప్రాంతాన్నికి తరలించడం వల్ల గ్రామంలో కోతుల బెడుద తగ్గుతుందని అన్నారు.

# గడ్డం వెంకటస్వామి "కాకా" కు ఘన నివాళులు

గడ్డం వెంకటస్వామి కాకా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

వరంగల్, అక్టోబర్ 05 (ప్రజా గొంతుక):



అణగారిన వర్గాల ప్రతినిధి అట్టడుగు పేదల పెన్నిధి జాతీయ స్థాయి పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ

స్వర్గీయ గడ్డం వెంకటస్వామి %ౖ%కాకా%ి% 95వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ నందు గల ఆయన విగ్రహానికి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు గడ్డం వెంకటస్వామి కాకా కుమారులు గడ్డం వినోద్, వివేక్ లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. శ్రమ శక్తిని గౌరవించడం ప్రతి పౌరుడి ధర్మం అయినప్పుడు శ్రామిక లోకం చిందించే చెమట చుక్కలను గుర్తించడం ప్రభుత్వాల కనీస ధర్మం అందుకే శ్రామికుల స్వేదం ఆ దేశం, ఆ ప్రభుత్వాల ఆర్థిక పురోగతికి ఇంధనం లాంటిదని మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి – కాకా తన అనుభవంలో ఇలా అనేక అంశాలు చెబుతుండేవారుమంచి పనులతోనే మానవ జన్మకు సార్థకత ఉంటుందంటారు.అదే రాజకీయ నేతలు అందున మంచి హోదాలో ఉన్నవారు తమ క్షేత్ర ప్రజలకు ఏదో ఒకటి చేయాలని తపనపడేవారున్నా వాటిని సాధించేవాళ్లు చాలా తక్కువ. కానీ, 70 ఏండ్ల కార్మిక ప్రస్థాన ప్రయాణంలో, ఐదు దశాబ్దాల రాజకీయ జీవిత గమనంలో కాకా చెరగని ముద్రనే వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక- బతుకమ్మ పండుగ

జి.జె.సి.జనగాం ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ నందు కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలో మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి,సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ పండుగ.ప్రకృతిలో లభించే పువ్వులను ఆరాధించే పండుగే బతుకమ్మ అని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులకు,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.తర తరాలుగా మహిళా సామూహిక శక్తికి ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ,తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకు వేదికగా నిలిచిందన్నారు.బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రాశస్త్యాన్ని గుర్తించిన నాటి ప్రభుత్వం బతుకమ్మ'ను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలిపారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో...., ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్కజాములాయే చందమామ..., పసుపుల పుట్టింది గౌరమ్మా... పసుపుల పెరిగింది గౌరమ్మా... అంటూ చప్పట్లతో కష్టసుఖాలను తెలియజేసే జానపద పాటలు,బంధాలు , బంధుత్వాలపైనా పాటలు పాడుతారని,చివరగా ఆ బతుకమ్మను గంగమ్మ ఒడికి చేర్చుతారన్నారు.విద్యార్థుల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,భోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని ఆట,పాటలతో అలరించారు.

# భాగ్యరథిడిగ్రీకాలేజీలో బతుకమ్మ వేడుకలు

## కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భాగ్యరథి డిగ్రీ కాలేజీ విద్యార్థినులు సంప్రదాయ లంగా ఓణిలో అందంగా అలంకరించుకొని బతుకమ్మ వేడుకలను కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. వారు పూలకోనల చుట్టూ ఆడుతూ, జానపద గీతాలను పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. కళాశాల ప్రాంగణం వర్ణరంజితంగా ఉత్తేజకరంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి అకాడమిక్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ చల్లా గోవింద రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇతర అధ్యాపకులు విద్యార్థులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

# గడ్డంవెంకట్‌స్వామి( కాక) 95వ జయంతి

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని, రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పార్క్ మార్ట్ ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి


వరంగల్ జిల్లా నెక్కొండ మండలం



మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ కొంకాల సాంబయ్య సోదరుడు కొంకాల సతీష్ నెక్కొండ వైఎస్సార్ సెంటర్లో ఇందిరా మహిళా శక్తి స్కీం లో భాగంగా ఏర్పాటు చేసిన స్పార్క్ మార్ట్ జనరల్ స్టోర్ ని ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి స్కీం నీ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమానికి నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ అభయ ఆంజనేయ స్వామి టెంపుల్ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ,ఈదునూరి సాయి కృష్ణ , వెంకట సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్ , ఎండి ఖలీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ ,ఎండి అన్వర్, ఎండి అఫ్జల్, గంధం సుధాకర్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, గడ్డం ఆనందం, కక్కేర్ల ఐలయ్య, ఈదునూరి ప్రభాకర్, ముద్రబోయినా శ్రీకాంత్ ,కక్కర్ల నాగయ్య ,తల్లపెల్లి భాస్కర్ ,వడ్డె సూర్యనారాయణ, దుర్గాల అశోక్, తాళ్లపల్లి చెన్నకేశవులు, తోపనపల్లి మాజీ సర్పంచ్ ఫకీర్ హామీద్, వడ్డూరి సారయ్య, వద్ధురి కుమార్, జంజాల యాకుబ్, తాటికాయల యకయ్య , కందిక వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఆర్యవైశ్య సంఘంలో ముగ్గురికి చోటు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి







వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఆర్యవైశ్య సంఘంలో నెక్కొండ మండలం నుండి ముగ్గురికి చోటు కల్పించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం ముగ్గురిలో, మారం రాము , గోరంట్ల వెంకటనారాయణ, దేసు లక్ష్మణ్ జిల్లా కమిటీలో అవకాశం కల్పించిన జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు వంగేటి అశోక్ ,గంధ శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, లకు వారు కృతజ్ఞతలు తెలిపారుఈ ముగ్గురు ఈనెల ఆరో తారీకు ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్ లోగల గోల్డెన్ గార్డెన్స్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు జిల్లా కమిటీ నుండి వీరికి ఆదేశాలు అందాయి ఆర్యవైశు ్యల అభివృద్ధి కోసం మా వంతుగా కృషి చేస్తామని మారం రాము, గోరంట్ల వెంకటనారాయణ, దేసు లక్ష్మణ్ తెలిపారు

# తీరొక్క పువ్వుల తో బతుకమ్మలను తయారు చేస్తూ

## అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సూర్యాపేట వాసి పిడమర్తి బన్నీ



ప్రజా గొంతుక సూర్యాపేట: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా కులమత భేదం లేకుండా ఆడపడుచులందరూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేరుస్తూ విజయదశమి పర్వదినం సందర్భంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులుగా అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో, కోలాటాలు వేస్తూ,ఆడుతూ పాడుతూ పూలతో పేర్చిన బతుకమ్మలో ఉంచి గౌరమ్మను దేవతగా పూజిస్తూ జరుపుకోవడం ఆనవాయితీ.అందులో భాగంగానే గత ఆరు సంవత్సరాలుగా ప్రకృతి సిద్ధంగా దొరికే తీరొక్కపూలతో అబ్బురపరిచేలా బతుకమ్మ లను పలు రకాలుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పిడమర్తి బన్నీ తయారు చేస్తూ పట్టణంలోని అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. సూర్యాపేట పట్టణంలో ఎవరికైనా బతుకమ్మల్ని తయారు చేయాలంటే ఐదు ఫీట్ల నుండి నలభై ఫీట్ల వరకు అక్షరాలు వచ్చే విధంగా తయారు చేస్తానని కావాసినవారు చరవాణి నెంబర్ 63096 70034 సమాచారం అందించగలరని బన్నీ పత్రిక ప్రకటన లో తెలిపారు .

# దుర్గమాత ఉత్సవాలకు మైక్ సౌండ్ అందజేత

స్థానిక దళిత సంఘం నాయకులు మా సంఘానికి సౌండ్ సిస్టమ్ కావాలని కోరగా,మానవత్వ హృదయంతో ముందుకు వచ్చిన మార్గదర్శకులు

మండల దళిత సంఘాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్

జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రవీందర్ నాయక్ దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ ప్రధాన చౌరస్తా చిన్న గేట్ దగ్గర దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ దుర్గామాత నవరాత్రీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు.స్థానిక దళిత సంఘం నాయకులు మా సంఘానికి సౌండ్ సిస్టమ్ కావాలని కోరగా,మానవత్వ హృదయంతో ముందుకు వచ్చిన మార్గదర్శకులు మండల దళిత సంఘాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రవీందర్ నాయక్ "మైక్ సౌండ్ " దాతలుగా నిలిచారు.ఈ సందర్బంగా దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రె నర్సిములు, అదేవిధంగా సంఘం ముఖ్య నాయకులు సౌండ్ సిస్టమ్ దాతలకు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలనుండి మాకు ప్రతి కార్యక్రమం నిర్వహించడంలో సౌండ్ సిస్టమ్ లేకపోవడం బాధాకరంగా ఉండేది. ఇప్పుడు మీరు ముందుకు రావడం గర్వాంగా ఉందని వారికి సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తుప్పలి వెంకటేశం,నాగని ఎల్లయ్య,జెట్టిగల్ల వెంకటయ్య, దొమ్మ బాబు, మొగులయ్య,రాంచెంద్రయ్య, ఉత్సవ కమిటీ కన్వీనర్ కర్రె వినోద్ కుమార్,అధ్యక్షులు జెట్టిగల్ల బాలకృష్ణ,యాదయ్య,శ్రీనివాస్, జాని,కొమ్ము శ్రీనివాస్,వెంకట్,రవి,బాలయ్య,బాను,మహేష్,మురళి,గణేష్,గణేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీలు గిరి గిరి నడిపి అధిక వడ్డీ తీసుకుంటున్న వారిపై కేసులు

**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి**



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కొంతమంది వ్యక్తులు ప్రభుత్వము నుండి ఎలాంటి అనుమతులు లైసెన్సు లేకుండా చిట్టీలు నిర్వహించటం గిరి గిరి లు నడపటం అధిక వడ్డీలకు డబ్బులు ఇవ్వడం చేస్తున్నారు

ఇ లాంటి వారి పైన చర్యలు తీసుకుంటామని ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు వ్యాపారాలు మానుకోవాలని తెలిపారు

ఇలాంటి వారిపై ఫిర్యాదులు వస్తే కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని

హెచ్చరించినా ఎస్సై మహేందర్

## నూతన రోడ్డును ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వెంటనే సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్, బలరాం, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, అజయ్, పాండు, మహేష్, కాలీమ్, రహీమ్, రహిమాన్, వహీద్, ఆజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేదల దేవుడు "కాకా"

**అచ్చంపేటలో ఘనంగా గుడిసెల వెంకటస్వామి జయంతి వేడుకలు..**

**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**





పేదల దేవుడు కాంగ్రెస్ పార్టీ దివంగత నేత గుడిసెల వెంకటస్వామి (కాక) అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కొనియాడారు. మాజీ కేంద్ర మంత్రి, దివంగత కాంగ్రెస్ నేత గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలు పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రజలకు చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ కాకా జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పడుకో బలహీన వర్గాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.హైదరాబాద్ ప్రజలతో వెంకటస్వామికి ప్రత్యేక అనుభందం ఉందని ఆయన అన్నారు. ఆయన కార్మికులకు అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కాకా కార్మికుల పేదల పక్షపాతి అంటూ కొనియాడారు. వెంకటస్వామి కార్మిక ఉద్యమాలలో ప్రత్యక్షంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పేదల కోసం వందల బస్తీలు కట్టించారని, హైదరాబాద్ లో ఎక్కడికి వెళ్లి కాకా, అంజయ్య పేర్లను ప్రజలు నిత్యం తలుచుకుంటారని పేర్కొన్నారు. పేదల దేవుడు అని కాకాకు పేరు వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. వెంకటస్వామి పేదల కోసం నిత్యం పోరాటం చేసిన వ్యక్తిగా ఉన్నారని.. ఆయన తెలంగాణ కోసం జైలు వెళ్లారని గుర్తు చేశారు. కాకా చాలా మంది యువకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చారని చెప్పారు. కాకా అడుగు జాడల్లో నేడు ఎంతోమంది నడుస్తున్నారని తెలిపారు. నేతలందరూ కాకాను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.హైదరాబాద్ లో పేదలకు శాశ్వత ఇళ్లు కట్టించిన ఘనత వెంకటస్వామి అని లక్ష్మణ్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కాకాకు సరైన గుర్తింపు ఇచ్చి గౌరవించిందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాకా ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి,రామానాథం,కుంద మల్లికార్జున్, ఎస్సై ఇందిరమ్మ,మాల మహానాడు నేతలు,కాల్మల బాలస్వామి,ఆంజనేయులు,అనిల్,వేద వ్యాస్ వెంకట్ స్వామి,శ్రీశైలం,బి.లింగం, మెకల పాండు,మురలి,సుధాకర్ బాబు, ఏను పోతుల కృష్ణ, మాజీ సర్పంచ్ శ్రీను,తిర్మలేష్,అసిస్టెంట్ ప్రొఫెసర్ మధు, ఎంఈఓ జీవన్,బుచ్చిబాబు,రాజేష్, కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# నూతన రోడ్డును ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వెంటనే సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్, బలరాం, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, అజయ్, పాండు, మహేష్, కాలీమ్, రహీమ్, రహిమాన్, వహీద్, ఆజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన "విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థిని"

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఎ చందన కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు విద్యార్థులు**

**వరంగల్, అక్టోబర్ 05 (ప్రజా గొంతుక):**



వరంగల్ లోని పైడిపల్లి గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించిన అండర్-17 ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థిని పాల్గొని మంచి ఆట నైపుణ్యాన్ని కనబరిచినందుకు ఈనెల 6 వరకు గవర్నమెంట్ పాఠశాల కోస్గి నారాయణపేట జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా సెక్రటరీ సారంగపాణి మరియు హ్యాండ్ బాల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గ్రేస్ మేడం తెలిపారు. ఈ పోటీలలో తమ పాఠశాలకు చెందిన 9వ తరగతికి చెందిన ఎ చందన పాల్గొననున్నట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడాకారిణి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై నర్సంపేట ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, కోచ్ ప్రశాంత్ కుమార్, పిఈటీ లు రియాజ్, రాజేష్, పృద్వి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి

**పజా గొంతుక ప్రతినిధి/లింగాలఘనపురం :**




మండలంలోని వనపర్తి గ్రామానికి చెందిన మద్దూరి చంద్రయ్య మంజుల కూతురు - కుమారుడు వర్షిణి - దినేష్ ల నూతన వస్త్ర - ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వధించారు.వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్,రాష్ట్ర యువ నాయకులు కీసర దిలీప్ రెడ్డి,జిల్లా కార్యదర్శి దామెర నాగరాజు,కృష్ణమూర్తి,బుషిగంపల ఆంజనేయులు,ఫిషర్ మ్యాన్ కాంగ్రెస్ నేత పిట్టల రాజు,యూత్ నాయకులు ఎండీ అబ్బాస్ తదితరులు ఉన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరామ్ చౌహాన్**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**



వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్, డాక్టర్ జానకిరామ్ చౌహాన్ పుణ్య దంపతులు వారి కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు.కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామంలోనీ ప్రజలంతా సుఖ సంతోషాలతో,సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని వారు కోరినారు.

# పుర ప్రముఖులు మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్ మృతి పట్ల పలువురి సంతాపం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ (అక్టోబర్:5):

జనగామ పట్టణ ప్రముఖులు విశ్రాంత ఉపాధ్యాయులు,లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ సభ్యుడు,పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్ (72) మృతి చెందారు.కొద్ది రోజులుగా అస్వస్థతతో ఉన్న గౌస్ భాయి శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు.వారి భౌతిక దేహం ఉదయం 9 గం. ల వరకు జనగామ బాలాజీ నగర్ లోని వారి స్వగృహానికి తీసుకురాగా బంధుమిత్రులు,స్నేహితులు అంతిమంగా సందర్శించి నివాళులర్పించారు.ప్రస్తుతము ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ మేనేజింగ్ కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు.ఇవాన్ డగ్లస్ ఎయిడెడ్ పాఠశాలలో హిందీ పండిట్ గా పనిచేసి ముందస్తు జాగ్రత్తలు పదవీ విరమణ చేసిన గౌస్ పట్టణంలో రెండు దశాబ్దాల క్రితం చైతన్య జూనియర్ కళాశాల స్థాపించి విద్యారంగంలో సేవ చేశారు.జనగామ పట్టణము హైదారాబాద్ రోడ్డుకు గల బిళాల్ మసీద్ పాలకమండలి అధ్యక్షునిగా ఎన్నికయి రెండు పర్యాయాలు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ఆధ్యాత్మిక రంగంలోనూ ప్రశంసలందుకున్నారు.ఆయన గృహం నుండి అంతిమ యాత్ర బయలు దేరి గిర్నిగడ్డ ఖబరస్థాన్ లో ఖననం తో అంత్యక్రియలు ముగిశాయి.సేవా రంగములో కలిసి పని చేసిన ఆత్మీయ సోదరుడు గౌస్ మొహియుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని,దుఃఖిత కుటుంబ సభ్యులకు ఓదార్పు కలిగించాలని భగవంతున్ని ప్రార్థిస్తూ లయన్స్ సమాజంలోని అనేక మంది నాయకులు,పురప్రముఖులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.దివంగత గౌస్ మొహియుద్దీన్ కు భార్య ఖమరున్నీసా,కుమారులు మహమ్మద్ గయాస్,మహమ్మద్ ఆవేస్,మహమ్మద్ సజ్జాద్, కుమార్తెలు ఫరహత్,డా.మున్నవర్ ఉన్నారు.జనగామ పట్టణము లో అందరివాడుగా మెదిలి దివంగతుడైన మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి,వైస్ జిల్లా గవర్నర్ లు డా.చంద్రశేఖర్ ఆర్య,ఎన్.సుధాకర్ రెడ్డి,పూర్వ జిల్లా గవర్నర్లు కన్న పరశురాములు,కొత్తపల్లి జాన్ బన్నీ,రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా.డి.లవకుమార్ రెడ్డి,జిల్లా చైర్మన్లు పి.హరికిషన్ రెడ్డి,ఆర్.రమణారెడ్డి,రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వై.సుధాకర్, విద్యాసంస్థ ల నాయకులు ఇ.ప్రభాకర్ రెడ్డి,చిర్రా ఉపేందర్ రెడ్డి,బార్ అసోసియేషన్ నాయకులు వి.ప్రసాద్ రావు,ఏ.బిక్షపతి,పుర ప్రముఖులు జే.సోమిరెడ్డి,ఫజ్జూరి లక్ష్మీనర్సయ్య,ఎం.డి.దస్తగిరి,ఎం డి. అబ్దుల్లా,జమాల్ షరీఫ్,మాజీదఫ్సర్,అల్లాడి ప్రభాకర్ రావు,ఎన్.రవీందర్, జి.ప్రమోద్ కుమార్ గుప్త,కృష్ణజీవన్ బజాజ్ తదితరులున్నారు.

# నాగార్జున స్కూల్లో పిల్లల బతుకమ్మ సంబరాలు




ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 05 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున స్కూల్లో విద్యార్థినిలకు బతుకమ్మ ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లలు సంతోషంగా ఆటపాటలతో బతుకమ్మ పోటీలు సంబురంగా జరుపుకున్నారు ఈ పోటీలో ప్రథమ బహుమతి చెప్పబోయిన సిరి, ద్వితీయ బహుమతి పల్లె బోయిన అశ్విత, తృతీయ బహుమతి పరుపాటి తన్మయ గెలుచుకున్నారని స్కూల్ కరస్పాండెంట్ గుర్రం అశోక్ తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినీష్ ఉపాధ్యాయులు రమేష్, రజిని,శైలజ,మానస, నాలి కోమల,వనజ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాచుపల్లి బిజెపి పార్టీలో చేరికలు కార్యవర్గ విస్తరణ

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి బిజెపి పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో బాచుపల్లి బిజెపి పార్టీ కార్యవర్గాన్ని విస్తరించడం జరిగింది.పార్టీలో కొత్తగా చేరినటువంటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.బాచుపల్లి కమిటీలో ఉపాధ్యక్షులుగా నారాయణమూర్తి, సెక్రెటరీగా హరిత, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా పావని, జనరల్ సెక్రెటరీ గా స్వాతి,16 వ అధ్యక్షుడుగా హనుమయ్య, ఉపాధ్యక్షుడిగా అశోక్, సెక్రటరీగా రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా చరణ్, జనరల్ సెక్రెటరీగా జయసింహారెడ్డి, సెక్రటరీలుగా అవినాష్,కిషోర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ప్రహ్లాద్, వర్మ డాక్టర్స్ సెల్ కన్వీనర్ గా పద్మ రవికుమార్ లు కమిటీలలో చేరారు.అదేవిధంగా పలువురు సభ్యులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బాచుపల్లి 1 వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్,ఉపాధ్యక్షులు రెపన్ కాశి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గజ్జల సంతోష్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఉదయ్ కిరణ్, బీజేవైఎం అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, నిజాంపేట్ బీజేవైఎం అధ్యక్షుడు నరసింహారెడ్డి, యాపిల్ వెల్నెస్ సెంటర్ నాయుడు తదితరులు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాచుపల్లి అధ్యక్షుడు ప్రసాద్ రాజు గారు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అందరూ కూడా పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, బాధ్యత గా పని చేయాలని కోరడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ రేట్లు పెరగడం హర్షనీయం

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై ఏఎమ్సిఎం హమాలి పాయింట్లలో హమాలీ కార్మికులు స్లీపర్స్ 3600 మంది పనిచేస్తున్నారని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ అన్నారు వీరికి కూలి రేట్లు పెంపుకై సివిల్ సప్లై డిపార్ట్మెంట్ కమిషనర్ చౌహన్ గతో జరిగిన చర్చల్లో క్వింటాకు 26 రూపాయల నుండి 29,రూపాయలకు పెరిగిందన్నారు.గత తొమ్మిది నెలల నుండి సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంపుదలకై వివిధ ఆందోళన పోరాటాలు చర్చలు జరిగిన సందర్భంలో ప్రభుత్వం స్పందించి ఏఐటీయూసీ మిగతా సంఘాలతో చర్చలు జరిపిందన్నారు ప్రభుత్వం దసరా పండుగకు ఇచ్చే స్వీట్ బాక్స్ 800 నుండి 900 కు పెంచిందన్నారు అదేవిధంగా దసరాకు చెల్లించే బోనస్ 6500 నుండి 7500 కు పెంచింది అన్నారు పండగ సందర్భంగా ఇచ్చే రెండు జతల యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి 1300 నుండి 1600 కు పెంచిందన్నారు గోదాం లో వచ్చే బేలు బెండల్స్ 350 కిలోల బరువుకు అదనంగా 200 పెంచడానికి అంగీకారం కుదిరింది అన్నారు.సివిల్ సప్లై సొంత గోదములు రాష్ట్రంలో 311 ఉన్నాయని అనేక జిల్లాల్లో ఇంకా అద్దె గోదాములలో పనులు నిర్వహించడం జరుగుతుందని సొంత గోధుమలు నిర్మించాలని అన్ని మండల పాయింట్లలో నిర్మాణాలు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. దీనికి ప్రభుత్వ అధికారులు అంగీకరించడం హర్షించదగ్గ విషయం అన్నారు సివిల్ సప్లై హమాలీ కార్మికులు రిటైర్ అయిన కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సివిల్ సప్లై అధికారులు అన్ని విషయాల్లో సానుకూలత వ్యక్తం చేయడం హర్షించదగ్గ విషయమని దీనికి సహకరించిన ప్రభుత్వ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ కమిషనర్ అదేవిధంగా అధికారులకు ఏఐటీయూసీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని కడారి సునీల్ అన్నారు.

# మండల కేంద్రంలో ఇంటింటా బిజెపి సభ్యత్వ నమోదు

ప్రజా గొంతుక ప్రతినిధి
:శాయంపేట (అక్టోబర్ 5)



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా బిజెపి సభ్యత్వ ప్రబారి జిన్నే మొగిలి హాజరై ఇంటింటా సభ్యత్వ నమోదు చేపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశానికి అనేక పథకాల ద్వారా ప్రజలకు మమేకమై ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అనేక పథకాలు ప్రజలకు అందేలా దేశాన్ని అగ్రగామిగా చేస్తున్నటువంటి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రతి ఒక్క భారతీయుడు మద్దతుగా నిలవాలని భారతీయ జనతా పార్టీ మద్దతుకు మొబైల్ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇచ్చి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతు ఇవ్వాలని తద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందడుగులో ఉండేందుకు ప్రతి ఒక్క భారతీయుడికి బాధ్యత ఉన్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాదుల మొగిలి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ,మోత్కూర్ సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు మేకల సుమన్,భూతం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# గోదావరి జలాలతో టేకుల సోమారం చెరువును నింపాలి.

సీపీఎం డిమాండ్
వలిగొండ అక్టోబర్ 5.ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలంలోని.టేకుల సోమారం గ్రామం పై భాగాన వెళ్లనున్న కాలేశ్వరం కాల్వకు తూమును ఏర్పాటు చేసి టేకుల సోమవారం గ్రామ చెరువును గోదావరి జిల్లాలతో నింపి ప్రజలకు మూసి మురికి కాలుష్యం నుండి విముక్తి కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి లు అన్నారు శనివారం గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామ శాఖ మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ టేకుల సోమారం గ్రామ పైభాగం నుండి వెళ్లనున్న కాలేశ్వరం (బస్వాపూర్ ప్రాజెక్టుకు) చెందిన కాల్వ వెళ్తుందని ఈ కాల్వకు తూమును ఏర్పాటు చేసి టేకుల సోమారం గ్రామంలో ఉన్న చెరువు లోకి నీటిని తీసుకొచ్చి నింపాలని డిమాండ్ చేశారు అదేవిధంగా చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన నిధులను కేటాయించాలని చెరువు వద్దకు వెళ్లే మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు గ్రామంలో అర్హులైన అన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని నూతన పెన్షన్లను ఇచ్చి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశార ఈ మహాసభకు సిపిఎం సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా నాయకులు దండెం నర్సిరెడ్డి సిపిఎం శాఖ కార్యదర్శి చేగోరి నగేష్ నాయకులు శంకరయ్య గోపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టండి

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /
అచ్చంపేట :-



రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వ్యవసాయ మార్కెట్ అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశించారు. శనివారం అచ్చంపేట ఎస్ఎం మార్కెట్ కమిటీ పానక మండలి మొదటి సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మార్కెట్కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉండి రైతులకు సహకరించాలని సూచించారు. ఏమైనా సమస్య ఉంటే తమరు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

ఆదివారం 06 అక్టోబర్ 2024

వైద్యాధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డాక్టర్ల హాజరు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఉదయం గం. 9-45 నీ.ల వరకు కూడా పలువురు వైద్యులు ఆసుపత్రి విధులకు హాజరు కాకపోవడాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు...జిల్లా పౌర సంబంధాల అధికారి కామారెడ్డి చే జారీ చేయబడినది.



## నెక్కొండ పోలీస్ స్టేషన్ లో ఏసిపి తనికి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట ఏసిపి నెక్కొండ పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది యొక్క క్రమశిక్షణ వారి యొక్క ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు అదేవిధంగా స్టేషన్కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడంవారి సమస్యను తెలుసుకుని న్యాయం చేయాలని తెలిపారు తనకి లో భాగంగా పోలీస్ స్టేషన్ యొక్క రికార్డ్స్ చెక్ చేశారు రౌడీస్, సస్పెక్ట్ లపై నిఘా పెంచాలని సూచించారుకేసులను సత్వరమే ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి న్యాయం చేయాలని తెలిపారు పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలు అన్నిటిని చెక్ చేసి తగిన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ చంద్రమోహన్ ఎస్సై మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

స్థానిక హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ప్రిన్సిపాల్ వి అంజనేయరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఉదయం నుండి కళాశాల, మహిళా ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు ఒకచోట చేరి వివిధరకాల పూలతో, గౌరమ్మసహిత బతుకమ్మను పేర్చి, ఒకదగ్గర చేర్చి ఆటపాటలు, కొలాటాలతో ఆడి పాడారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ ఆంజనేయరావు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రకృతిని ఆరాదిస్తూ, సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ఉండాలి అని తెలిపారు. ఈ పండుగ వాతావరణంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## మంచినీటి సహాయకుల శిక్షణ

వలిగొండ అక్టోబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం. గ్రామీణ మంచినీటి సహాయకుల. శిక్షణ కార్యక్రమంలో చివరి రోజు హ్యాండ్ పంపు పై అవగాహన కల్పించడం జరిగింది. మరియు శిక్షణ పొందిన అందరికీ శిక్షణ ధృవీకరణ పత్రాలు మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత చేత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషిన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఎంపీ ఓ కేదారేశ్వర్ డి ఈ ఈ. ప్రశాంత్ కుమార్ డి ఈ ఈ. అరుణ్ కుమారి .ఏఈఎస్ మహేష్ శ్రీలత పాల్గొనడం జరిగింది



## వైద్య అధికారులు సమయపాలన పాటించాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 05.24.

వైద్యాధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డాక్టర్ల హాజరు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఉదయం గం. 9-45 నీ.ల వరకు కూడా పలువురు వైద్యులు ఆసుపత్రి విధులకు హాజరు కాకపోవడాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు.



## మంచినీటి సహాయకుల శిక్షణ

వలిగొండ అక్టోబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం. గ్రామీణ మంచినీటి సహాయకుల. శిక్షణ కార్యక్రమంలో చివరి రోజు హ్యాండ్ పంపు పై అవగాహన కల్పించడం జరిగింది. మరియు శిక్షణ పొందిన అందరికీ శిక్షణ ధృవీకరణ పత్రాలు మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత చేత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషిన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఎంపీ ఓ కేదారేశ్వర్ డి ఈ ఈ. ప్రశాంత్ కుమార్ డి ఈ ఈ. అరుణ్ కుమారి .ఏఈఎస్ మహేష్ శ్రీలత పాల్గొనడం జరిగింది



## వైద్య అధికారులు సమయపాలన పాటించాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 05.24.

వైద్యాధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డాక్టర్ల హాజరు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఉదయం గం. 9-45 నీ.ల వరకు కూడా పలువురు వైద్యులు ఆసుపత్రి విధులకు హాజరు కాకపోవడాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు.



## బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మెట్రో స్టేషన్, మాల్స్, హోటల్స్ ఇతర ప్రదేశాలలో సభ్యత్వ కార్యక్రమం

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విశేషంగా పాల్గొంటున్న ప్రజలు. సెవెళ్ళ మహేందర్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు.

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఉన్న మెట్రో ,మాల్స్, హోటల్స్, ఇతర ప్రదేశాలలో ఉన్న ప్రయాణికులతో సభ్యత్వని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ చేపించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో భారీగా మాస్ మెంబర్షిప్ డ్రైవ్ ని నిర్వహించడం జరుగుతుందని ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తుందని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. సభ్యత్వం నిర్వహిస్తున్న సందర్భాలలో. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, అర్హులైన వారు అంత పథకాలను ఉపయోగించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. సభ్యత్వ నమోదులో బారతదేశంలో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉండేవిధంగా బీజేవైఎం కార్యక్రమలు నిర్వహిస్తుంది అన్ని దానికి అనుగుణంగా రాష్ట్రంలోని అందరూ కార్యకర్తలు మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించాలి అని పిలుపునిచ్చనా తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, . సెవెళ్ళ మహేందర్,ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




## టిడిపి కి కార్యకర్తలే వెన్నుముక

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల మాజీ జడ్పీటీసీ నెంబర్ మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ కర్నాటి రామలింగం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి,వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య. రామలింగం యొక్క సేవలు కొనియాడి వారి అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ఆకాంక్షిస్తూ తెలుగు దేశం పార్టీని గ్రామాలలో పటిష్టత చేయాలని వారు కోరారు. రామలింగం లేని లోటు టిడిపి పార్టీకి తీరని లోటూ అని పేర్కొన్నారు. త్వరలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. టీడీపీ కీ కార్యకర్తలే వెన్నుముక రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ క్రియాశీల పాత్ర పోషిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి యండి షరీఫ్ టీడీపీ నాంపల్లి మండల అధ్యక్షురాలు మొగుదల పార్వతమ్మ మర్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకన్న ,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల యాదయ్య నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్ ఎరుగండ్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీమతి ఉప్పునూతల సుగుణమ్మ ,టీడీపీ చౌటుప్పల్ మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి, పార్లమెంట్ సభ్యులు యాట వెంకటేశం, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పోలోజు గోవిందా చారి,చౌటుప్పల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు తదిరులు పాల్గొన్నారు.



# క్రీడాలపై ఆసక్తి పెంచుకోవాలి కామారెడ్డి జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 05. 24




క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్ 2024 టార్చ్ రిలే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని, ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సిరిసిల్ల ఒ.ఆర్.ఆర్. రోడ్డులో శనివారం రోజున జిల్లాకు చేరుకున్న సి. ఎం. కప్ కు స్వాగతం పలికారు, జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, గ్రామ స్థాయికి క్రీడలను తీసుకువెళ్ళడానికి రాష్ట్ర వ్యాప్తంగా సి. ఎం. కప్ ను గ్రామం, మండలం, జిల్లాల్లో వివిధ విభాగాల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం జరుగుచున్నది. జిల్లాలో 48 కి.మీ. సాగుతుందని, ఓ.ఆర్.ఆర్. సిరిసిల్ల రోడ్ నుండి కామారెడ్డి బస్ స్టాండ్ వరకు 10 కి.మీ. రన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు 100 మంది క్రీడాకారులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్.క్యాడేట్ లు పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి.ఎస్. పి. రాజేశ్వర్ రావు, జిల్లా యువజన సంక్షేమ అధికారి జగన్నాథన్, మున్సిపల్ కమిషనర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పండుగను ప్రశాంతంగా జరుపుకుందాం

గ్రామ పంచాయతీ కార్యదర్శి కొర్ర రాజారాం ప్రజా గొంతుక ప్రతినిధి:శాయంపేట (అక్టోబర్ 5):



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో బతుకమ్మ దసరా పండుగను గూర్చి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజా ప్రతినిధులు ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ గ్రామంలో పండగను ప్రశాంతంగా నిర్వహించుకుందామని ఎలాంటి అల్లర్లకు పాటుపడకుండా గ్రామ కుల పెద్దలు ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో దసరా ఉత్సవాలపై వారి నిర్ణయాలను అడిగి తెలుసుకుని దసరా పండుగలు ప్రశాంతంగా జరగడానికి అందరి సహకారం తప్పకుండా ఉండాలని మాజీ సర్పంచ్లు మరియు ఎంపీటీసీలు వారి యొక్క సూచనలు మరియు సహకారం తప్పకుండా ఉండాలని గ్రామ ప్రజల సహకారంతో మన గ్రామంలో పండగ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకొని విజయవంతం చేద్దామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గజ్జి ఐలయ్య, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి రాజిరెడ్డి,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ వెంకటరాజిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ అంకేశ్వరపు మొగిలి, శాయంపేట పిఏసిఎఏ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ రెడ్డి, గ్రామ వివిధ కుల సంఘాలు పెద్దలు, ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట స్వామి జయంతి

# వేడుకలు కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో నిర్వహణ.





అధికారికంగా. నిర్వహణ

.ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్ 05.24

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకను అధికారికంగా శనివారం రోజున కలెక్టరేట్ లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వెంకటస్వామి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారని, దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారనీ అన్నారు. జయంతి వేడుకలో జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రణాళిక అధికారి రాజారాం, యువజన సంక్షేమ అధికారి జగన్నాథ్, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హడావుడి తప్పఇచ్చినహామీలఅమలు లేదు

ఆరు గ్యారంటీల అమలు ఎక్కడ
ప్రభుత్వ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనం ఏంది
మాజీ జెడ్పిటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ అక్టోబర్ 5



ప్రభుత్వ కార్యక్రమాలలో కాంగ్రెస్ లీడర్లు అధికారుల లెక్క పాల్గొనడం విడ్డూరంగా ఉందని ఏ హోదాలో అధికారుల లెక్క గ్యాస్ సిలిండర్ పత్రాలను పంచారని గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు పడ్డాదా ఇప్పటివరకు అని మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ అన్నారు. శనివారం గండీడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి హామీలు తుంగలో తొక్కి హడావుడి చేయడం తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చడం లేదని వారి తీరుపై మండిపడ్డారు.అలాగే గ్రామాలలో సబ్సిడీ గ్యాస్ పత్రాలు పంపిణీ చేస్తూ మొత్తం చెల్లిస్తే సబ్సిడీ అకౌంట్ లో పడతాదని సబ్సిడీ ముందే ఇచ్చి నట్లయితే లబ్ధిదారులకు మేలు చేకూరుతుంది కానీ ముందే మొత్తం డబ్బులు చెల్లిస్తే సబ్సిడీ అకౌంట్ లో పడుతుందని ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితి ఇలాఅన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే ఫ్రీ బస్సు అని బస్సులు పెంచకుండా ప్రయాణికులను ఇబ్బందులు పెట్టడం అలాగే అత్త కోడళ్ళకి ఇస్తామన్న పైసలు ఏవి మూడు పంటలకు రైతుబంధు ఇయ్యాలి అన్న ముఖ్యమంత్రి వర్షాకాలం పోయి యాసంగి సీజన్ వచ్చినా ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా రైతు భరోసా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. అవే డబ్బులను రైతు రుణమాఫీకి వాడుకుని రైతు రుణమాఫీ కూడా కొందరికి మాత్రమే చేసి పంద్రాగస్టు కి అందరికీ చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం రైతులను నిండా ముంచారని తొందరలోనే గ్రామాలలో రైతులు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ నాయకులను ఉరికిచ్చి కొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు 420 హామీలు ఇచ్చి అన్నింటిని తుంగలో తొక్కి గ్రామాలలో హడావుడి చేయడం కాంగ్రెస్ లీడర్కే చెల్లిందని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే టిఆర్ఎస్ తరపున గ్రామ గ్రామాన కార్యాచరణ చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ప్రతి హామీని నెరవేర్చే వరకు ఊకోబోమని హెచ్చరించారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలిఎలక్షన్ ముందు గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వం మారిన అన్ని పార్టీల సర్పంచులు అభివృద్ధి పనులు చేశారని ముఖ్యమంత్రి సర్పంచ్ల పెండింగ్ బిల్లుల నిధులు చెల్లించేందుకు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బెస్తరాజు, నాయకులు అశోక్ రెడ్డి , కోట్ల రాములు,జంగల్ల వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ స్వామి 95వ జయంతి

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



**స్వర్గీయ వెంకటస్వామి(కాకా) 95 వ జయంతి సందర్బంగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద కాకా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.**

# న్యాపరమైన డిమాండ్లను నెరవేర్చండి.

మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలి.
కనీస వేతనం 25వేల రూపాయలు చెల్లించాలి
ఐటీ శాఖ మంత్రికి విన్నపించుకున్న మునిసిపల్ కార్మికులు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని మున్సిపల్ కార్మికులు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని మున్సిపల్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా ఐటి శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్.సుష్మ మహేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, తదితరులు లాంఛనంగా మున్సిపల్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులు తమ గోడును విన్నవిస్తూ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ...గత 25 నుండి 30 సంవత్సరాలుగా గ్రామపంచాయితి ఉన్నప్పటి నుండి మున్సిపాలిటీ గా మారింది. అయినా మేము కార్మికులుగా పని చేస్తున్నాము. తనకు తగ్గ వేతనం దక్కడం లేదని,మాకు ఇన్నేళ్ళుగా ఎలాంటి గుర్తింపు లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడుప్పటినుండి గతప్రభుత్వానికి ఎన్ని సార్ల మా గోడును విన్నవించుకున్నా మమూల్ని ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. పెద్దలు మంత్రి వర్యులు, మున్సిపల్ కార్మికులని దృష్టిలో ఉంచుకొని జీతాలు పెంచాలని , పర్మినెంట్ చేయాలని కోరారు. అలాగే మాకు దసరా కానుకగా పండుగ బోనస్ అందించాలని లిఖిత పూర్వకంగా ఇచ్చిన వినతి పత్రంలో ఈ అంశాలను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ,కార్మికులు, నగేష్, ఎస్ రవీందర్, దశరథ్,టీఎస్ ప్రవీణ్ ఆర్ ఇంద్ర, పద్మ,లక్ష్మమ్మ, యాదగిరి,,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 05:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మురలీధర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి, మరియు మల్లేష్ గౌడ్,శివంపేట మండల అధ్యక్షుడు పెద్దపులి రవి,వినోద్ సీనియర్ నాయకులు కొండల్ రావు,యువ మోర్చా అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, సుధాకర్ కృష్ణ పాల్గొనడం జరిగింది. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదును భారీ సంఖ్యలో చేయడానికి బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో కృషి అవసరం ఎంతైనా ఉందని ఈ సమావేశంలో చేర్చించడం జరిగింది.

# ఎం.ఆర్.పి.ఎస్- టి.ఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పొట్ట మురళి ఆధ్వర్యంలో గుడిపల్లి నూతన మండల కమిటీ ఏర్పాటు





ప్రజా గొంతుక అక్టోబర్ 5 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఆర్.పి.ఎస్- టి ఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పొట్ట మురళి ఆధ్వర్యంలో అంగడిపేట ఎక్స్ రోడ్లో ఎమ్మార్పిఎస్ టీఎస్ గుడిపల్లి మండల అధ్యక్షునిగా ఎర్ర శ్రీనివాస్ పొట్ట మురళి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది నా మీద నమ్మకంతో మండల పదవి బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు ఈ జాతికి వెన్నంటూ ఉండి జాతి బాగు కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి నరసింహ తరి గోవర్ధన్ వివిధ మండల అధ్యక్షులు పీఏ పల్లి మండల అధ్యక్షులు రమనంపల్లి వెంకటయ్య చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు దేవరకొండ అధ్యక్షుడు కొమ్ము ఉదయ్ ఎర్ర సైదులు మహేందర్ బాషిపాక రవి మద్దిమడుగు అచ్యుతు కుమార్ ఓట్టెపు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఇల్లు లేని నిరుపేదలకు గూడును చూపించిన దళిత నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో వెంకటస్వామి చిత్రపటానికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకట స్వామి గూడు లేని నిరుపేదల కోసం వారి గూడు కోసం పోరాడి, గుడిసెలను వేయించి ఆయన ఇంటి పేరే గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నారన్నారు. కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం, జీవితాంతం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి వెంకటస్వామి అన్నారు. ఆయన ఐదుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షునిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ కి ఎంతో పేరు తెచ్చారు.ఆయన ఏ పదవి చేపట్టిన ఏ పదవికైనా వన్నె తెచ్చారని అన్నారు. దేశంలోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత వెంకట స్వామికి దక్కుతుందన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ కాకా పిలుచుకునే వారని, ఆయనను ఎంతగానో గౌరవించే వారిని అన్నారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పలువురికి పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బలిజ పద్మా , మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గంధం గంగాధర్ , బద్ది సుజాత మురళి ,సంఘ రాష్ట్ర నాయకులు , ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ , పసుల రాంప్రసాద్, సిరికొండ (పోతారం) రాములు, సామల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, గురు మంతుల నారాయణ, మారంపల్లి నరసయ్య, బలిజ శివ ప్రసాద్, పలువురు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం కోసం బీజేపీ సభ్యత్వాలు తీసుకోండి

బీజేపీ తోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యం
యెంకనోళ్ళ వెంకటేష్" బీజేపీ రాష్ట్ర నాయకులు
ప్రజా గొంతుక,/రంగా రెడ్డి బ్యూరో



పరూక్ నగర్ మండలం అన్నారం గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు బొక్క కృష్ణయ్య ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందిఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సభ్యత్వ నమోదు మండల కో కన్వీనర్ బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ యెంకనోళ్ళ వెంకటేష్, పాల్గొన్నారుకార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నరసింహ,ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి శివశంకర్,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు శ్రీకాంత్,సీనియర్ నాయకులు బి మల్లేష్ తదితరులు పాల్గొన్నారుయెంకనోళ్ళ వెంకటేష్ " ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కల్గిన పార్టీ బీజేపీ పార్టీ అని ,బీజేపీ ఈ దేశంలో అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని,అన్నివర్గాల ప్రజలు అభివృద్దే ద్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ పార్టీ నే అని గుర్తు చేశారుప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఈ దేశం ప్రపంచంలో నే అగ్రగామిగా నిలబెట్టారని వికసిత్ భారత్ లక్ష్యం తో మోదీ గారు పనిచేస్తున్నారు,కావున ప్రజలు ఆయనను విశ్వశిస్తున్నారని అందుకే బీజేపీ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని,ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వాలు తీసుకోవడానికి ముందుకొస్తున్నారని ,ప్రతి బూత్ కమిటీ అధ్యక్షులు రెండు వందలకు తగ్గకుండా బీజేపీ లో ప్రజలను సభ్యులుగా చేర్చాలని తెలిపారు

# వికలాంగుడి కుటుంబానికి సరుకులు అందజేత

శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప లో 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి యొక్క కుటుంబం చాలా కష్టంలో ఉందని తెలుసుకొని మానవతా దృక్పథంతో సోషల్ మీడియాలో చూసి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ... కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు నా వంతు నేను కృషి చేస్తానని అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని అలాగే ప్రతి ఒక్కరు మీ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# ఖతర్ లో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 97వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




గల్ఫ్ దేశం ఖతర్ లో కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన జువ్వాడి అభిమాని ముహమ్మద్ నసీర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో దివంగత నేత కాంగ్రెస్ ధ్రువతార ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు,అభివృద్ధి ప్రధాత స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 97 వ జయంతి సందర్భంగా వెటర్నరీ యూనివర్శిటీ ముందు శ్రీ జువ్వాడి రత్నాకర్ రావు స్మారక విగ్రహము ఏర్పాటు చేసి, ఆవిష్కరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.జువ్వాడి రత్నాకర్ రావు సర్పంచ్ పదవి స్థాయి నుంచి మంత్రి పదవి స్థాయి వరకు బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం చివరి క్షణం వరకు అలుపెరగని కృషి చేయడం జరిగిందని,జువ్వాడి ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న జువ్వాడి సోదరుల నాయకత్వం బలపరుస్తున్నామని,విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన పరిశ్రమలు,ఐటి,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పార్లమెంటు సభ్యులైన గడ్డం వంశీ,చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ లకు,శాసన మండలి సభ్యులకు,శాసనసభ సభ్యులకు,ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా జువ్వాడి అభిమానులకు,ప్రజలకు,కాంగ్రెస్ కుటుంబానికి ముహమ్మద్ నసీర్ ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కున్నపల్లి,ఆసీఫ్ ఖాన్, మణికంఠ రెడ్డి, ప్రవీణ్ దే%శీ%గేటి, ఖాజా నవాజ్, మలవత్ గోవింద్, రమేష్ జనగం, మనోజ్ బక్కశెట్టి లు పాల్గొన్నారు..

# జువ్వాడి భవన్ లో ఘనంగా కాక జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



తెలంగాణ పోరాటయోధుడు మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీమాజీ సభ్యుడు కాక వెంకట స్వామి జీవితం నేటి తరానికి ఆదర్శమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటస్వామి ఫోటోకు పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం చిట్యాల లక్ష్మీనారాయణ కటకం దివాకర్ దశరథం మేకల నరసయ్య ఎండి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు

# గోడికే మేఘరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణానికి చెందిన గోడికే మేఘరాజ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం రోజున పట్టణంలోని మేఘరాజ్ గృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కటకం దివాకర్ దశరథం న్యామతాబాద్ రాకేష్ తదితరులు ఉన్నారు

# గుడుంబా స్థావరాలపై దాడులు...భారీగా బెల్లం పానకం గుడుంబా పట్టివేత

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 5**



హనుమకొండ జిల్లా పరకాల సబ్ డివిజన్ శాయంపేట మండలం సూర్య నాయక్ తండా, గంగిరేణిగూడెం గ్రామాల్లో ఏసీపి కిషోర్ కుమార్ పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ఆధ్వర్యంలో 45 మంది పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బందితో గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించి డ్రంబులను ధ్వంసం చేసి గుడుంబా తయారు చేసే వారి వద్ద నుండి 1500 లీటర్ల బెల్లం పానకం 35 లీటర్ల గుడుంబను స్వాధీనం చేసుకొని ఏడుగురు వ్యక్తులపై గంగిరేణి గూడెంకు చెందిన మాలోతు రాజేందర్, బానోతు శోభన్, మరియు సూర్య నాయక్ తండాకు చెందిన జరుపల్లి లచ్చు, మమత, లావుడియా జామర్, శ్రీనివాస్,మాలోతు రాజుల పై కేసు నమోదు చేసి స్టేషన్ కు తరలించారు ఈ దాడులలో ఏసీపీతోపాటు పరకాల సీఐ క్రాంతి ఆత్మకూర్ సిఐ సంతోష్ ఎస్సైలు ప్రమోద్ కుమార్, రమేష్ చంద్ర, పోలీస్ కానిస్టేబుల్స్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# భూసమస్య రైతులు మరియు అధికారుల ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న.....నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్: 05:



నాగార్జున సాగర్ నియోజక వర్గం నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.) మండలం,నెల్లికల్ గ్రామంలో.రెవిన్యూ శాఖ అధ్వర్యంలోనిర్వహించిన.అన్ని రకాల భూసమస్యల పరిష్కారం కొరకు తిరుమలగిరి(సాగర్) మండలంను "పైలెట్ ప్రాజెక్టు"గా ఎంపిక చేస్తూ ఏర్పాటు చేసిన...భూసమస్య రైతులు మరియు అధికారుల ముఖాముఖి సమావేశంలో.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ సమావేశంలో.మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ మరియు తాజా మాజీ యం.పి.పి భగవాన్ నాయక్,రెవిన్యూ శాఖ అధికారులు,నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రేసు రాములు మరణం బాధాకరం .

**రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బిల్డర్స్ కు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఇవ్వాలి .**

**సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు రాములు గౌడ్ మరణం అత్యంత బాధాకరమని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అడవివేముల గ్రామ శివారులో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించిన రేసు రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. యూనియన్ లో క్రియాశీలక పాత్ర పోషించిన రేసు రాములు గౌడ్ మరణం యూనియన్ కు తీరని లోటు అన్నారు. రాములు కుటుంబానికి తమ యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. సూర్యాపేట లో సంతాపం ప్రకటించి నల్ల బ్యాడ్జీల తో 300 మందితో బైకు ర్యాలీ నిర్వహించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బిల్డర్స్ కు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ రంగం వల్లనే ప్రభుత్వానికి అధిక ఆదాయం వస్తుందని చెప్పారు. తెలంగాణలో ఎంతోమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్స్ రోడ్డు ప్రమాదంలో మరణించారని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక జీవో తీసుకువచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు 10 లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని విమర్శించారు. గతంలో మున్సిపాలిటీ ద్వారా ,మీసేవ కేంద్రాల ద్వారా ఎల్ ఆర్ ఎస్ కోసం ఎకరాకు పదివేల చొప్పున చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్లు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో తేవాలని డిమాండ్ చేశారు. ఎల్ ఆర్ ఎస్ కోసం ఎంతోమంది ప్రజలు ఎదురుచూస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు జిల్లా కార్యదర్శి తండు సైదులు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహంకాళి ప్రణీత్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె బాబా జిల్లా ఉపాధ్యక్షుడు పంతంగి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య, పట్టణ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్, సూర్యాపేట పట్టణ కార్యదర్శి జలగం లోకేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, కనకయ్య, పట్టణ సహా కార్యదర్శి ఆకుల మారయ్యగౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు పంతంగి దశరథ గౌడ్, పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్, ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, షేరి సుధాకర్ రెడ్డి, ఒంటెద్దు సైదులు, పిచ్చి బుచ్చయ్య, గౌడి శేరి శ్రీనివాస్ రెడ్డి, కనకటి మహేష్, గుండ గాని శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, పట్టేది సాయికిరణ్, బండారి మల్లేష్, చిన్న పెల్లి సంగయ్య, బండపల్లి శ్రీనివాస్, ఘనపూభారత్, దామోదర్ రె డ్డి, నిరంజన్, శోభన్, రుద్ర కృష్ణ, మూల సతీష్, రవి, మంచు పర్వతాలు, సురేష్, బైరోజు లింగ చారి, షేక్ జహీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి.

## దోమకొండ మండల ఏం ఆర్ పి ఎస్. అధ్యక్షులు. కుంటి లక్ష్మణ్ డిమాండ్.

**ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 05.24**



ఏం ఆర్ పి ఎస్.ఏం ఎస్ పి వి హెచ్ పి.మరియు అనుబంధ సంఘాల కామారెడ్డి జిల్లా కమిటీ పక్షాన సామాజిక ఉద్యమ నమస్కారాలు వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అన్యాయం నిండు అసెంబ్లీలో హామీ ఇచ్చి మాట మార్చడం సీఎం రేవంత్ రెడ్డికి తగదు" సీఎం రేవంత్ రెడ్డి తో తాడోపేడో తేల్చుకుంటాం " దోమకొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కుంటి లక్ష్మ న్ అధ్యక్షతన నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశం మేరకు ఈరోజు దోమకొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధాల ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు బట్ట వెంకట్ రాములు మహిళా అధ్యక్షురాలు సత్తిగాడు లక్ష్మి గరుగల బాలరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ అమలు చేయకుండ డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలను విస్మరించడమే అవుతుంది ఆగస్టు ఒకటి నాడు సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్ట్రాలు తీసుకోవచ్చు అని తీర్పు ఇచ్చిన కమిటీల పేరిట కాలయాపన చేస్తూ మాదిగలను వంచిస్తున్నాడు సీఎం రేవంత్ రెడ్డి గారు తీర్పు వచ్చిన తర్వాత మందకృష్ణ మాదిగ వారి కంటే ముందు సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో వర్గీకరణ చేసే మొదటి ముఖ్యమంత్రి నేను అంటే మాదిగలు నమ్మి రెండు నెలలు ఎదురు చూశామని అయినా ఇంకా రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేసి ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు చెప్పడం జరిగింది మాదిగలను విస్మరించినందుకు నిరసనగా ఏనాడైతే అక్టోబర్ 9 నాడు డీఎస్సీ ఉద్యోగస్తులను నియామక పత్రాలు ఇస్తున్నారో అదే రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నల్లజండలతో ప్రదర్శన చేసి నిరసన తెలుపుతామని హెచ్చరించడం జరిగింది సీఎం రేవంత్ రెడ్డి తో తాడోపేడో తెలుసుకుంటామని హెచ్చరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ జి సాయికుమార్ రామారెడ్డి మహిళా కమిటీ అధ్యక్షురాలు లావణ్య బోసనపల్లి రవీందర్ కుంటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# సీతారామ ప్రాజెక్టు పనులలో్లో ప్రభుత్వ జాప్యం తగదు

సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్

ప్రజా గొంతుక అక్టోబర్ 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గ ములకలపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్ట్ పనులల్లో రాష్ట్ర ప్రభుత్వం జాప్యంగా పనులు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య విమర్శించారు.శనివారం మండల కేంద్రంలోని కమలాపురం సిపిఎం పార్టీ శాఖ మహాసభలో అయన హాజరై మాట్లాడుతూ.ఆగస్టు 15 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూసుగూడెం పంప్ హౌస్ దగ్గర సీతారామ ప్రాజెక్ట్ ను అంగరంగ వైభవంగా ప్రారంభించారని నెలల గడుస్తున్నా సీతారామ ప్రాజెక్టు పనులల్లో జాప్యం జరుగుతుందని వెంటనే పనులు పూర్తి చేసి రైతులకు సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా సాగు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఈ ప్రాజెక్టు శంకుస్థాపన జరిగి సంవత్సరాలు గడుస్తున్నా,పాలకులు మారినా పనులు వేగంమాత్రం పెరగటం లేదని అన్నారు.నిర్మాణం పూర్తయిన కాలువల్లో పూడిక చేరి కాలువలు చెట్లు తోనిండి పోయిందని కాలువకు ఇరువైపులా రక్షణగా ఉండటానికి కాలువలు తవ్వి పోసిన మట్టిని సైతం లారీలు ద్వారా కొంత మంది వ్యక్తులు అక్రమంగా తవ్వుకొని పోతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికైనా త్వరితగతిన పనులు నాణ్యత గా పూర్తి చేసి రైతులకు సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు నాయకులు గొగ్గల ఆదినారాయణ కుంజా రాంమూర్తి ఊకంటి రవికుమార్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రులు బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





ఖమ్మం నగరంలో గల కొత్తగూడెంలో సిపిఐ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రులు,బతుకమ్మ వేడుకలు ఆటా పాటలతో కోలాహలంగా కొనసాగుతున్నాయి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో గత పదిహేను సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, కొత్తగూడెం శాఖ కార్యదర్శి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ధనధాన్యాలు కలిగి కలిసిమెలిసి జీవించాలని కోరారు. దసరా పండుగ సందర్భంగా దేవి నవరాత్రులు సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యాలయ ఆవరణలో అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి రోజు దసరా, బతుకమ్మ సంబరాల నేపథ్యంలో కార్యలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహం వద్ద మహిళలు పూజలు నిర్వహిస్తూ బతుకమ్మ సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ఖమ్మం నగరం అల్లీపూరం కొత్తగూడెంలో బతుకమ్మ వేడుకలను సిపిఐ పార్టీ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం డివిజన్ మహిళలు బతుకమ్మను పేర్చి పాలు, చక్కెర, పెసలు, సత్తు పిండి, బెల్లంతో నైవేద్యం సమర్పించి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు మహిళలు వేడుకల్లో పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి, ఆట, పాటలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో సిపిఐ కొత్తగూడెం శాఖ సభ్యులు ముద్రబోయిన అప్పారావు,షేక్ .మాబు,దంతాల శ్రీకాంత్,లక్కా రోహిత్,అమరారపు యశ్వంత్,లక్క వీరయ్య షేక్.ఫకీర్. తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన వృద్ధులను మనవంతు భాధ్యతగా ఆదుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: అక్టోబర్ 05: నాగార్జున సాగర్ నియోజక వర్గం: హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం హలియా లో అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొలిమి వృత్తి చేసుకుని జీవనోపాధి పొందుతున్న విష్ణుచారి గతకొంత కాలంగా ఆనారోగ్యంతో భాదపడుతున్నారు పనిచేసుకోలేని పరిస్థితి లో ఉన్నారని తెలుసుకున్న అమీర్అలీ గడ్డం రమణయ్య మరియు షేక్ అన్వర్ సహకారంతో 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించారుఈ సందర్భంగా గడ్డం రమణయ్య మాట్లాడుతూ హౌస్ పెయింటర్ గా పనిచేస్తూ తనతోటి పనిచేసే పెయింటర్స్ మరియు సోషల్ మీడియా మిత్రుల సహకారంతో ఆనారోగ్యంతో భాదపడుతున్న నిరుపేద కుటుంబానికి చేయూత గా తనవంతు సహయం అందిస్తూన్న అమీర్అలీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అన్నారు మైనారిటీ నాయకులు అన్వర్ మాట్లాడుతూ ఈరోజుల్లో మనం సహాయం చెయ్యాలంటే వంద రకాలుగా ఆలోచిస్తాం కాని నిరుపేద కుటుంబాలని దృష్టి లో ఉంచుకొని వారి సహయార్ధం రోజు యాభై రూపాయలు చోప్పున జమ చేసిన మీవంతు ఊడతాభక్తిగా సహాయం అందించవచ్చుమానవసేవే మాధవసేవ అనే నినాదం తో ముందుకు వేళ్తున్నా అమీర్అలీ ఫౌండేషన్ సేవ కార్యక్రమాలు నేటి యువతకి మార్గదర్శకంగా ఉంటున్నాయి అన్నారుఅమీర్అలీ మాట్లాడుతూ నేను చేసేది సేవ కాదు భాధ్యత సమాజంలో నిస్సహాయులకు నిరాశ్రయులైన వృద్ధులకు మనవంతుగా భాధ్యతగా అదుకొవాలి అన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పీసీసీ మెంబర్ రితిక్ రెడ్డి

తిమ్మాయిపల్లి యువ నాయకుల సమక్షంలో
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్








దోమ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడానికి పీసీసీ మెంబర్ రితిక్ రెడ్డి. వచ్చిప్రారంభించడం జరిగింది. రితిక్ రెడ్డి ఒక మాటతో యువతకు క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసానికి దోహదపడుతుంది అని తెలియజేశారు. అదేవిధంగా పాటలు పాటలు క్రీడారంగాలు ఆడుతూ ఉంటే యువకులు అయినా పెద్దవారైనా ఆరోగ్యవంతులుగా ఉండే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. తిమ్మాయిపల్లి యువ నాయకుల సమక్షంలో టోర్నమెంటు నిర్ణయించడం చాలా ఆనందకరమైన విషయమని ఇలాంటి ముందు ముందు క్రీడా రంగానికి ప్రార్ధనత ఇచ్చి ముందుకు తీసుకెళ్లాలని యువతని ప్రోత్సహించారు. గ్రామంలో ప్రారంభం చేసిన వారు. బాబర్, రవి కుమార్, మహేష్, మొగులయ్య, వీరు ముందల ఉండి. ఫస్ట్ ప్రైజ్ 20వేల రూపాయలు. సెకండ్ ప్రైజ్ 10 రూపాయలు. బహుమతి ఉంటుందని గ్రామ యువకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి. రాఘవేందర్ రెడ్డి. మాలి శివకుమార్ రెడ్డి. బంగ్లా యాదయ్య గౌడ్. శివ రెడ్డి పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు.శ్రీకాంత్ రెడ్డి.పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ని విజయవంతం చేశారు.....

## చంద్రుగొండ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే

సి.సి రోడ్లు,అంగన్వాడీ బిల్డింగ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె
ప్రజా గొంతుక అక్టోబర్ 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





చంద్రుగొండ మండలం లో టేకులబంజర గ్రామంలో నూతనంగా మంజూరైన సి సి రోడ్ల పనులను కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.అనంతరం అన్నారం తండా లో నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనం నిర్మాణ పనులు భూమిపూజ చేసి ప్రారంభించి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవనాలను కేరళ రాష్ట్రంలో మాదిరిగా ఆధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్నామని తెలిపారు.అలాగే నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సురక్షిత మంచినీరు త్రాగే విధంగా ప్రతి పాఠశాలలో వాటర్ ప్యూరిఫైడ్ యూనిట్స్ ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే అన్ని చోట్ల పూర్తి చేసి విద్యార్థులకు సురక్షిత మంచినీరు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో

మండల కాంగ్రెస్ నాయకులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్ 05:నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్గొండ జిల్లా నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన షేక్ కఫిర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించాడు, అతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మండలానికి చెందిన ధర్మ రక్షా ఫౌండేషన్ కార్యదర్శి గోలి మోహన్ ద్వారా విషయం తెలుసుకున్న ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్, ఫౌండేషన్ సభ్యుల సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ధర్మ రక్షా ఫౌండేషన్ సలహాదారు కొమ్ము రాందాస్, కార్యదర్శులు చింతకాయల అంజి, గోలి మోహన్, మేదరి సైదులు, సహకార్యదర్శులు నేనావత్ శంకర్ నాయక్, గుండాల లక్ష్మయ్య, నల్గొండ నియోజకవర్గ సభ్యులు ఏరకల రామకృష్ణ, నాగార్జున రంగయ్య, అక్బర్, ఉస్మాన్, జానిమియా, ఇబ్రాహీం మరియు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్లో ఘనంగా జి.వెంకటస్వామి జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 5: ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డిడబ్లు ఓ ఇంచార్జి శిరీష,డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు.

## ఆర్థిక సహాయం అందజేసిన గుడి వంశీధర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/లింగాలఘణపురం



మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి శనివారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు.భారాస పార్టీ నేత గుగ్గిల్ల హరికృష్ణ తండ్రి గుగ్గిల్ల చిన్న సోమయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.వడ్డిచర్ల గ్రామంలో ఇటీవల మరణించిన గండి పోషయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అదే గ్రామంలో రాసాల వెంకటేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు.వారితో పాటుగా మండల పార్టీ ప్రెసిడెంట్ కొల్లూరి శివ కుమార్,రాష్ట్ర యువజన నాయకులు కీసర దిలీప్ రెడ్డి,జిల్లా కార్యదర్శి దామేరా నాగారాజు,ఏలే మూర్తి,బుషిగంపల ఆంజనేయులు,పిట్టల రాజు,మండల యూత్ ప్రెసిడెంట్ చిటకోడూరు సంపంత్,మైనార్టీ మండల అధ్యక్షులు ఎండీ అబ్బాస్,నేలపోగుల గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్,మాజీ ఎంపీటీసీ యాదయ్య,గుగ్గిళ్ల కొమురయ్య,గొలనుకొండ నాగరాజు,వడ్డిచర్ల గ్రామ శాఖ కోతి రాములు, మాజీ ఉపసర్పంచ్ చిట్టుకుల వెంకటేష్,పసునూరి ఉపేందర్,సోమ నర్సయ్య,గండి నర్సయ్య, సళ్ళ సత్యం,గండి దశరద,దయ్యాల అంజయ్య,గుండా అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



డా. బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను శనివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాల్లో సచివాలయంలోని ఉన్నతాధికారులు నుంచి అన్ని స్థాయిలోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులుగా మారేపల్లి మోహన్

**ప్రజా గొంతుక ప్రతినిధి :**
**శాయంపేట అక్టోబర్ 5**




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం మండలంలోని అన్ని అన్ని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో శాయంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ అన్నిగ్రామాలలో గెలుస్తుందని భీమా వ్యక్తం చేశారు అందుకు ప్రతి కార్యకర్త క్షత్రియుల్లా పనిచేయాలని ఇప్పటినుండే స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండి ప్రజలలో ప్రతి కార్యకర్త మామేకమై ఉండాలని అన్నారు ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులుగా మారేపల్లి మోహన్ ను నియమించడం జరిగిందని తెలిపారు యూత్ అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ నన్ను నమ్మి మండల యూత్ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతికి మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డికి అన్ని గ్రామాల అధ్యక్షులకు ,కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్ని వర్గాలను కలుపుకొని పార్టీ బలోపేతానికి పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి విజయ-విజయ్ మాజీ సర్పంచులు అరికళ్ళ ప్రసాద్, సంజీవరావు, శ్రీనివాస్ గ్రామ శాఖల అధ్యక్షులు దాసి శ్రావణ్, గాదె రాజేందర్, సంజీవరావు, నాయకులు కరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 52 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 52,06,032 రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనికొనియాడారు. దసరా పండుగ తర్వాత ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. వానాకాలం పంటకు ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఇంకో 15 రోజుల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైతాయని కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి కటింగ్ లేకుండా చూడవలసిన బాధ్యత స్థానిక నాయకుల పై వుందన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ మండల అధ్యక్షులు గాజనమైన సదయ్య యాదవ్,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ యాదవ్,మత్స్య సాకార సంఘం గ్రామ అధ్యక్షుడు రాణవేన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంగారు రమేష్,మాదాసి సతీష్ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ

జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి కీర్తి రాజ్ వీరు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల,తేదీ,05,అక్టోబర్.



సీఎం కప్ 2024 నిర్వహణలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలలో టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి కీర్తి రాజ్ వీరు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 7వ తేదీన ఆసిఫాబాద్ నుంచి మంచిర్యాల జిల్లాకు టార్చ్ వస్తున్న సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, మంచిర్యాల జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు, కార్యదర్శులు, ఆఫీస్ బేరర్స్, సీనియర్ క్రీడాకారులు, పి ఈ టి ఏ. సంఘం, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు అందరూ పాల్గొని టార్చ్ ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ ర్యాలీలో భాగంగా మధ్యాహ్నం3 గంటలకు 10కి.మీ. పరుగు మంచిర్యాల జిల్లాలోని శ్రీనివాస గార్డెన్స్ నుంచి ప్రారంభమై నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఆఫీస్ కి చేరుకోవడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమమునకు పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ ,మంచిర్యాల జిల్లా కలెక్టర్ ,అదనపు కలెక్టర్ ,మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు , రాజస్వ మండల అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా అధికారులు, మంచిర్యాల పోలీస్ యంత్రాంగం, క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కావున ఈ టార్చ్ ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్
సుప్రీమ్ కోర్టు తీర్పు కు విరుద్ధంగా డీఎస్సీ నియామకాలు చేపడుతున్న కాంగ్రెస్ సర్కార్
ఈ నెల 9 న ఖమ్మం జిల్లా కేంద్రంగా డీఎస్సీ నియమాలకు నిరసనగా నిరసన ర్యాలీ





బొనకలు మండల కేంద్రంగా జరిగిన సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోటపల్లి చిన్న సైదులు మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందని రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి అని రేవంత్ రెడ్డి మాటల్లో ఉన్న నీతి చేతల్లో లేదని కాంగ్రెస్ సర్కార్ కు నిరసన సెగ తప్పదని హెచ్చరించడం జరిగింది ఈనెల 9 న ఖమ్మం జిల్లా కేంద్రంగా డీఎస్సీ నియమకాలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ ఉంటుందని ఈ ర్యాలీకి ప్రస్తుతం డీఎస్సీ రాసిన మాదిగ విద్యార్థులు మాదిగ మేధావులు ఉద్యోగస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు విజయవంతం చేయవలసిందిగా సునీల్ మాదిగ పిలుపునివ్వటం జరిగిందిలిఈ కార్యక్రమంలోలి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ ,ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శ కోట హనుమంతరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లూరు ప్రకాష్ మాదిగ ,ఎమ్మెస్ పి మండల నాయకులు మర్రి కరణం మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల రవి మాదిగ ,ఎమ్మెస్ ఎఫ్ బోనకల్ మండల నాయకులు గద్దల ఉపేందర్ మాదిగకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం ఎకో సెన్సిటివ్ జోన్ పరిది కి సంబంధించిన నివేదికలు ఈ నెల10 వ తారీకు లోపు సమర్పించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ. ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు అక్టోబర్ 5 : శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., డిఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలసి, ఏటూరునాగారం కు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిది నిర్ధారించడానికి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన్య ప్రాణి విభాగం ఏటూరునాగారం కు సంబంధించి, ఎకో సెన్సిటివ్ జోన్ పరిది నిర్ధారించడానికి సంబంధిత శాఖల అధికారులు ఈ నెల 10 వ తారీకు వరకు పూర్తి వివరాలరో కూడిన నివేదిక సమర్పించవలసింధిగా దిశ నిర్దేశం చేసినారు. అనంతరం ఎకో సెన్సిటివ్ జోన్ కు సంబంధించిన నోటిఫికేషన్ తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు.ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ, పర్యాటకులను ఆకర్షించేందు కు ఎకో టూరిజం ఎంతో ప్రాముఖ్యతను సంతరించు కుందని, పర్యావరణ హితం, సంరక్షణలో భాగంగా ఎకో టూరిజం పర్యాటక ప్రాంతాల్లో కొత్త ఆశలను నింపుతోందని, పర్యాటకులకు సహజమైన అరణ్యాలు, పచ్చని చెట్ల వృక్షాలు, జలపాతాలు, కొండలు వంటి ప్రదేశాలు ముఖ్య ఆకర్షణగా నిలుస్తు న్నాయని అన్నారు.ఎకో టూరిజం పర్యాటకులను ప్రకృతికి దగ్గర చేస్తూ, పర్యా వరణాన్ని రక్షించే దిశగా, కొత్త మార్గాలను ప్రసరించడమే లక్ష్యంగా పని చేస్తోందని, పర్యాటకులు ఈ ప్రాంతాలలో ప్రకృతి అందాలను ఆస్వా దించేందుకు అవగాహనతో కూడిన పర్యటనలు చేయడం వల్ల సాంప్రదాయ జీవన విధానాలను కూడా గౌర వించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎఫ్డిఓ వజ్రారెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేష్, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, జగదీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ జయరాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 నాణాలు చలామణిలోనే

**ఎస్ బి ఐ జిఎం ప్రకాష్ చంద్ర భరోరు**
**వరంగల్, అక్టోబర్ 05 (ప్రజా గొంతుక):**




పది రూపాయల నాణాలు చలామణిలో ఉన్నాయని ఈ విషయంలో వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మరాదని భారతీయ స్టేట్ బ్యాంక్ జనరల్ మేనేజర్ (నెట్వర్క్ 2) ప్రకాష్ చంద్ర బరోర్ అన్నారు. శనివారం వరంగల్ జేపీఎన్ రోడ్ లోని భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రధాన శాఖలో పది రూపాయల నాణాల చలామణిపై బ్యాంక్ డీజీఎం గన్ షామ్ సోలంకి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో జిఎం ప్రకాష్ చంద్ర బరోర్ మాట్లాడుతూ.. రిజర్వ్ బ్యాంక్ తయారు చేసిన పది రూపాయల నాణేలు చలామణిలో ఉన్నప్పటికీ ప్రజల్లో తప్పుడు ప్రచారంతో కొందరు అయోమయం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తారు. భారతీయ కరెన్సీ కి చెందిన అన్ని రూపాయలు, నాణేలు చెల్లుబాటులో ఉన్నాయని అయినప్పటికీ ?10 నాణెం చెల్లుబాటు కావడం లేదంటూ.. దేశంలో విస్తృత దుష్ప్రచారం జరగడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ స్థాయి చిన్న వ్యాపారులు 10 రూపాయల నాణెం చలామణి అవడం లేదని దుష్ప్రచారాన్ని నమ్ముతుండడంతో పరిస్థితి ఇలా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పది రూపాయల నాణెం చెల్లుబాటులేవని దుష్ప్రచారం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎస్బిఐ భారతీయ రిజర్వ్ బ్యాంకు తో కలిసి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పది రూపాయల నాణాలు తమ రోజువారి వ్యాపారం కార్యకలాపాల్లో ప్రజలు సజావుగా వినియోగించుకోవచ్చని అన్నారు. చిన్న వ్యాపారాలు, పేద, దిగువ మధ్యతరగతి వర్గాల రోజువారి కార్యక్రమాల్లో పది రూపాయలు కీలకమైంది అన్నారు. పది రూపాయలు నాణెం చలామణిలో ఉందనే విషయాన్ని గ్రామీణ స్థాయి నుంచి నగర స్థాయి వరకు చిన్న మధ్యతరగతి వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు గుర్తించుకొని చలమని చేసుకోవాలని ఎస్బిఐ జిఎం ప్రకాష్ చంద్ర భారోర్ ప్రజలను కోరారు. ప్రజలకు అవసరమైన పది రూపాయల నాణేలు సమీప భారతీయ స్టేట్ బ్యాంకు శాఖల్లో పొందువచ్చని, అలాగే తమ వద్ద ఉన్న పదిరూపాయల నాణేలు డిపాజిట్ కూడా చేయవచ్చని జిఎం ప్రకాష్ చంద్ర బరూర్ సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ జిఎం (నెట్వర్క్ 1)-రవికుమార్ వర్మ, వరంగల్ ప్రధాన శాఖ మేనేజర్ డిఎస్ నరేంద్ర కుమార్, ఏజీఎంఎస్ జి శంకర్, అబ్దుల్ రెహమాన్, వరంగల్ సర్కిల్ అభివృద్ధి అధికారి జితేంద్ర కుమార్ శర్మ , బ్యాంక్ అధికారులు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం నిర్వహించడం జరిగినది .ఈ యొక్క సమావేశానికి సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల అనుభవ వైద్యులు సమావేశానికి హాజరైనారు .సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నుంచి గ్రామీణ వైద్యులకు అందించినటువంటి శిక్షణ కు సర్టిఫికెట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొందరగా అందించాలని సమావేశంలో కోరినారు .అదేవిధంగా గ్రామీణ వైద్యులు తమ పరిధికి మించి వైద్యం చేయకూడదని తమ పరిధిలోనే వైద్యం చేయాలని సూచించారు. అదేవిధంగా పరిసరాల పట్ల గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోగాల బారిన పడకుండా ప్రజలను జాగ్రత్తపరచాలని కోరారు. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా ఈ సమావేశానికి వచ్చినటువంటి గ్రామీణ వైద్యులకు మండల గ్రామీణ వైద్యుల సంఘం ద్వారా స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. గ్రామీణ వైద్యులు ఐకమత్యంగా ఉండి తమ యొక్క సమస్యలను సాధించుకోవాలని కోరారు .ఈ యొక్క సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య జోనల్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి మండల గౌరవ అధ్యక్షులు గంగాపురం సత్యనారాయణ పసుల యాదయ్య మండల ఉపాధ్యక్షులు మైలారం రాజు మండల ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాదు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మైలారం ఉదయ్ సహాయ కార్యదర్శిపరమేష్ తదితరులు పాల్గొన్నారు

# దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోనస్ చెల్లించాలి

శాఖ మహాసభలో కామ్రేడ్ యలమంచిలి వంశీకృష్ణ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



రైతులు పండించిన దొడ్డు వడ్లుకు కూడా 500 రూపాయలు బోనస్ చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచిలి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యలమంచిలి సీతారామయ్య భవన్లో పూణెం రాజులు అధ్యక్షతన నిర్వహించిన ములకపాడు శాఖ మహాసభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఎన్నికల హామీగా రైతులు పండించిన ప్రతి క్వింటా ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని రైతు డిక్లరేషన్ సభలో ప్రకటించిందని, ఎన్నికల తర్వాత కేవలం సన్న వడ్లు కు మాత్రమే 500 రూపాయలు బోనస్ ఇస్తామనడం ఎన్నికల హామీని విస్మరించి, రైతులను మోసం చేసినట్లే అవుతుందని అన్నారు. రాష్ట్రంలో వరి సాగు చేసే రైతులు అత్యధికంగా దొడ్డు రకాలు పండిస్తారని, ప్రభుత్వం తెచ్చిన ఈ కొత్త నిబంధన వల్ల, దొడ్డు రకం వరి పండించిన రైతులందరూ నష్టపోతారని అన్నారు. ఈ వర్షాకాలానికి సంబంధించి రైతు భరోసా సాయం వెంటనే అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మర్మం చంద్రయ్య, , మాజీ సర్పంచ్ కల్లూరు దేవి, మాజీ ఉపసర్పంచ్ తాళ్లూరి ఆదినారాయణ,కల్లూరి లక్ష్మయ్య,కొండపల్లి కృష్ణ, నల్లూరి వీర్రాజు, గుంటక కిషోర్, బోసమల్ల కిషోర్,కల్లూరి రాజేష్, పోడియం బాలరాజు, సోందే వెంకటరమణ, బానోత్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రావణాసురవధకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి

## ఆహ్వానం::ములుగులో జరిగే వేడుకకు రావాలని విజ్ఞప్తి

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా
స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 5 : ములుగులో దసరా పర్వదినం సందర్భంగా, గత 23 సంవత్స రాలుగా నిర్వహిస్తున్న రావణాసుర వధ ఉత్సవానికి రావాలని ఆధ్మాత్మిక వాది, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆహ్వానించారు. ఈమేరకు శనివారం కరీంనగర్ లో బండి సంజయ్ ని కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు రావణాసురవధ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. దసరా పర్వ దినాన్న పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమం కన్నుల పండుగా జరుగుతోందని, ఫైర్ వర్క్స్, సాంస్కృతిక, జానపద కళాకారుల ప్రదర్శనలు, మిరు మిట్లు గొలిపే బాంబుల మోతల నడుమ ఉత్సవం నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతీ సారి ఒక వ్యక్త వచ్చి ధర్మసందేశాలను వినిపిస్తారని వెల్లడించారు. అదేవిధంగా ఒక్కో రంగంలో సేవలు అందించిన ప్రముఖులకు సన్మానం చేపడుతామని, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ములుగు ప్రజలకు ఆధ్మాత్మికతపై సందేశం ఇవ్వాలని కేంద్రమంత్రి బండి సంజయ్కు విన్నవించారు. అయితే దుర్గామాత దీక్ష చేపట్టిన ఆయన దీక్ష విరమణ అనంతరం వస్తానని వారు చెప్పినట్లు కుమార్ తెలిపారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో సామాజిక వేత్త కృష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు బైకాని ఓదెలు, మాదం కుమార్, భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత సన్నిధిలో అన్నప్రసాద వితరణ

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించారు.. దుర్గాదేవి శరన్నవరాత్రులలో సందర్భంగా శనివారం డాక్టర్ శ్వేతా ప్రియాంక – సుధీర్ దంపతులు దుర్గామాతకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పాల్గొని దుర్గాదేవికి ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. దుర్గాదేవి శరన్నవరాత్రులలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అన్నప్రసాద పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ దంపతులను ఈ సందర్భంగా అభినందించారు. ఆ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, భవాని యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒరగంటి రాజేందర్ గౌడ్, కన్వీనర్ బొబ్బిళ్ళ సుభాష్ ముదిరాజ్, అధ్యక్షులు ఒరగంటి మహేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్ గౌడ్, పుర ప్రముఖులు బత్తుల విప్లవ్ గౌడ్, ఉడుగు వెంకటేష్ గౌడ్, కాసుల వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణ, జంగయ్య, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, అన్నమోని గోవిందరాజ్, గోశిక నరేందర్, మచ్చేందర్, బొబ్బిళ్ళ రాజేందర్, కాళేశ్వర్, ఎరసాని సతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు సందీప్, బొబ్బిళ్ళ ఉత్తేజ్, ఒరగంటి వరుణ్, పెద్దగోని వర్షిత్, ఒరగంటి లక్కీ, పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐక్యతతో నే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం.

ఎంవైఎస్ మినీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదగా ఐడీ కార్డుల పంపిణీ.
వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి.

వనపర్తి జిల్లా : ప్రజా గొంతుక



జర్నలిస్టు లందరు ఐక్య తతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా అంబటి స్వామి అన్నారు. శనివారం పట్టణంలో ని ఎంవైఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి ప్రెస్ క్లబ్ సభ్యులకు ఈ నెల 8న ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. కొంతమంది స్వార్థ జర్నలిస్టు సంఘాల నాయకులు జర్నలిస్టు లను విభజించి పాలిస్తూ ఐక్య తకు విఘాతం కల్గిస్తున్నారని ఆయన చెప్పారు. అవకాశ వాద జర్నలిస్టు సంఘాల నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గత పది నెలల కింద వనపర్తి జిల్లా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పడిందని ఆయన చెప్పారు. అప్పటి నుంచి జర్నలిస్టు లకు సంబంధించిన పలు సమస్య ల పరిష్కారం కోసం పని చేస్తున్నామని ఆయన చెప్పారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తాన్నామని ఆయన వెల్లడించారు. ప్రెస్ క్లబ్ లో దాదాపు 65 మంది వరకు ఉన్నారని ఆయన చెప్పారు. అయితే, ప్రస్తుతం 55మంది కి ఐడీ కార్డులు పూర్తి అయ్యాయని ఆయన చెప్పారు. ఈ నెల 8న పట్టణంలో ని ఎంవై ఎస్ మినీ ఫంక్షన్ లో ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదగా ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐడీ పంపిణీ కార్యక్రమం లో జర్నలిస్టు సోదరులందరు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఐక్య మత్యంగా ఉండి న్యాయమైన జర్నలిస్టు ల సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశం ఈనెల 8 (మంగళవారం ఉదయం 10:30 గంటలకు) పట్టణంలోని ఎంవైఎస్ మినీ ఫంక్షన్ హాల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతుందని జర్నలిస్టు సోదరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ అంశాలతో కూడిన వినతి పత్రం ఎమ్మెల్యే కు ఇవ్వడం జరుగుతుం దన్నారు. కాబట్టి ప్రెస్ క్లబ్ లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు ఈ కార్యక్రమంల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ కమిటీ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు రవి ప్రసాద్, అంజనేయులు యాదవ్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, కార్యదర్శి కడమంచి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో కనీస ఏర్పాట్లను మరచిన "దేవదాయ శాఖ మాత్యులు"


దేవి నవరాత్రుల సందర్భంగా వెల వెల పోయిన ఓరుగల్లు నగరం
భారతీయ జనతా పార్టీ, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్

వరంగల్, అక్టోబర్ 05 (ప్రజా గొంతుక):



శతబ్దాల చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఓరుగల్లు నగరం నేడు దేవి నవరాత్రుల సందర్భంగా వేలవేల పోయింది. ఒకప్పుడు సాంస్కృతిక వారధికి చిహ్నంగా ఉండి, కాకతీయుల కాలంలో ఉన్న వైభవాన్ని ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న దేవాదాయ శాఖ మంత్రి నవరాత్రుల సందర్భంగా సరైన ఏర్పాట్లు చేయలేదని వరంగల్ పట్టణంలోని ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో... భారతీయ జనతా పార్టీ, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ మాట్లాడుతూ.. దేశంలో ఎంతో ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించే దేవి నవరాత్రులకు సంబంధించి కనీసం గుడిలో విధ్యుత్ దీపాల అలంకరణలు, భక్తులకు ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు, గుడి అవరణములు క్లీన్ చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడంలో దేవాదాయ శాఖ మంత్రి విఫలమయ్యారని తెలిపారు. అలాగే తెలంగాణలో ఎంతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగను కూడా దృష్టిలో పెట్టుకొని బతుకమ్మను ఆడుకునే ప్రదేశంలో సరైన ఏర్పాట్లు మరియు మహిళలకు రక్షణగా పోలీస్ బందోబస్తు నిర్వహణ పై దృష్టిపెట్టాలని, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు త్వరగా స్పందించాలని వెంకటేష్ సూచించారు. గత ప్రభుత్వం నవరాత్రుల ఉత్సవాలకు ఎంతో కొంత ద్రుష్టి సారించిన ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని, తక్షణమే వరంగల్ జిల్లాలలోని అన్ని దేవాలయాలలో విధ్యుత్ కాంతులతో అలంకరణలు చేయకపోతే ఈ ప్రభుత్వం జగన్మాత అగ్రహానికి కొట్టుకోపోవడం కాయమని హేచ్చరించారు.

# ఫిర్యాదుకు స్పందించిన లోకాయుక్త


Tel./Fax.23241614
/By RPAD/

INSTITUTION OF LOKAYUKTA OF TELANGANA
H.No.5-9-49, Basheerbagh, Hyderabad-500 063.
NOTICE.No.636/2024/B1/LOK/10571/2024/Date: 12.09.2024

NOTICE

BEFORE THE HON'BLE LOKAYUKTA OF TELANGANA
ComplaintNo:636/2024/B1

Between :
Sri Tekula Sravan,
S/o. T. Swamy,
H.No.12-348/1,
Kakatiya Colony,
Huzurabad Town and Mandal,
Karimnagar District - 505468,T.S.
... Complainant(s)

And
The District Collector
Karimnagar District.
... Public Servant(s)

To
Sri Tekula Sravan,
S/o. T. Swamy,
H.No.12-348/1,
Kakatiya Colony,
Huzurabad Town and Mandal,
Karimnagar District - 505468,T.S.

* * *

Take Notice that the Honourable Lokayukta has been pleased to pass orders on 06.09.2024 in Complaint No. 636/2024/B1 to issue notice to you to submit Form No. I, by the next date of hearing.

The matter stands posted to 08.11.2024 at 11.00 AM.

REGISTRAR

Encl: Nil.





**అధికారులను విచారణకు ఆదేశించిన లోకాయుక్త రిజిస్ట్రార్**
**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**

హుజరాబాద్ పట్టణం మరియు మండలంలోని పలు అక్రమ కట్టడాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంతో లోపాయుక్తకు ఫిర్యాదు చేసినట్టు యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ శివారులో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా తమ ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వాటిపై చర్యలు తీసుకోకుండా నోటీసుల పేరిట కాలయాపన చేశారని అన్నారు. ఇట్టి విషయమై ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేయగా స్పందన కరువైందని అందుకే న్యాయపోరాటం చేయడానికి సిద్ధమై లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. లోకాయుక్త లో చేసిన ఫిర్యాదుకు స్పందించిన లోకాయుక్త అధికారులు నవంబర్ 8 తారీఖున ఉదయం 11 గంటల వరకు హాజరు కావాలని జిల్లా అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు .ఫిర్యాదుకు స్పందించిన లోకాయుక్తకు రిజిస్ట్రార్ టేకుల శ్రావణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా విభాగం నాయకురాల్లు మహానాయకుడికి నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడిగా, సింగరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా వెంకటస్వామీ ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సొల్లు బాబు హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల తిరుపతి, కొలిపాక శంకర్, ఏర్ర రవీందర్, సందమల్ల బాబు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు యండి అఫ్సర్, హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేశ్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు జంగ అనిల్ ,యండి ఇమ్రాన్, ప్రతాప నాగరాజు పటేల్, గంట కిరణ్ రెడ్డి, సొల్లు సునిత, నర్సింగ్ ,ముక్క రవితేజ, యండి రియాజ్, గొస్కుల మధు, రాజు కుమార్, ఇల్లందుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు కలెక్టరేట్ ముందు మహాజన

## గుడిసే వాసుల సంఘం ధర్నా

**దళిత రత్న అవార్డు గ్రహీత**
**నెమలి నర్సయ్య మాదిగ.**
**ప్రజా గొంతుక న్యూస్,**
**ములుగు జిల్లా స్టాఫ్**
**రిపోర్టర్: కె అనిల్ కుమార్.**




ములుగు అక్టోబర్ 5: ములుగు జిల్లా అభివృద్ధికి గుడిసే వాసులం అడ్డంకి కాదనీ, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వమే ఇంటి స్థలం తో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలనీ ధర్నా ను ఉద్దేశించి మాట్లాడిన, దళిత రత్న అవార్డు గ్రహీత భారతదేశ పీడిత ప్రజల దిక్సూచి, మాన్య శ్రీ.మంద కృష్ణమాదిగ గారి ఉద్యమాల కార్యకర్త నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ, నేడు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ములుగు మండలం, ఇంచెర్ల గ్రామపంచాయతీ పరిధిలో అంబేద్కర్ నగర్ గ్రామం వెలిసి 9 సంవత్సరాలు కావస్తున్న వందలాది మంది పేదలు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నటువంటి పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వారందరికీ ఇంటి స్థలం కేటాయించి, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ములుగు జిల్లా అభివృద్ధికి మహాజన పేదలు అడ్డంకి కాదని తెలిపారు.ప్రభుత్వం ఓ వైపు పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, తెలంగాణ ఉద్యమ కారులకు, మహాజన పేదలకు ప్రభుత్వమే ఇంటి స్థలాలు ఇస్తుందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత, కాలయాపన తో తాత్సారం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారుఇంచర్ల గ్రామపంచాయతీ శివారులోని, అంబేద్కర్ నగర్ లో గత కొన్ని సంవత్సరాల క్రితం దళితులకు ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడు ఇల్లు నిర్మించిన సాక్షాలు నేటికీ ఉన్నాయని, అట్టి ఇళ్ల స్థానం లోనే మళ్లీ మహాజన గుడిసే వాసులు అందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఏమాత్రం పేదలకు విరుద్ధంగా ఏ నిర్ణయం తీసుకున్నా ,పేదల రక్తబొట్టు సాక్షిగా అంబేద్కర్ నగర్ మహాజన గుడిసె వాసుల సంఘం మృతుల సాక్షిగా గుడిసే వాసులకు పట్టాలు సాధించుకుంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన గురుషవాసుల సంఘం ఆర్గనైజింగ్ కన్వీనర్ నాంపల్లి నాగరాజుమహాజన్, కమిటీ చైర్మన్ దండబోయిన కుమార్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు ఆకుల రజిత, రేపాకుల మమత, పారునంధుల నర్సయ్య మాదిగ, సంకటి సాంబయ్య, బలుగూరి భద్రయ్యమాదిగ, వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

## శ్రీవాసవికన్యకాపరమేశ్వరిమాతానువేదమాత

# గాయత్రిదేవిగాఅలంకరణ..





**రావూరి సురేష్ కుమార్.**
**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్,పట్టణంలోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరిఆలయంనందుదేవినవరాత్రుల్లోభాగంగా (మూడవరోజు)ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలుశ్రీకన్యకాపరమేశ్వరిఅమ్మవారిని వేదమాతగాయత్రీదేవిగాఘనంగాఅలంకరించడం జరిగింది.ప్రాతఃకాలంనుంచిఅమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు,హెూమాలు జరిపించారు. సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారినిదర్శించుకోవడం జరిగింది. పూజ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ తరపున తీర్థ ప్రసాద వితరణలు ఘనంగానిర్వహించారు. కుంకుమార్చన సేవలో భాగంగా ఆర్యవైశ్య సంఘ మహిళలు పెద్ద సంఖ్యలోపాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ,సందర్భంగాఅధ్యక్షుడురావూరిసురేష్,కుమార్ మహిళలందరికీ ధన్యవాదాలుతెలియజేశారు.

# భగీరథ నీరే సురక్షితమైనది

**మంచినీటి సహాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలి**
**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**
**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగునీరు ఎంతో ఆరోగ్య దయకమని మిషన్ భగీరథ నీరు తాగడం వలన మనందరం ఆరోగ్యంగా ఉంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శనివారం వనపర్తి మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో చేతిపంపుల నిర్వహణ, బోరు మోటర్ల మరమ్మత్తులు, జాగ్రత్తలు, పైపులైన్ల పరిశుభ్రత అంశాలపై సహాయకులకు మిషన్ భగీరథ అధికారులు నాలుగు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఇందులో మినరల్ వాటర్ బాటిల్, మన ఇంటిలోని, తాగునీరు, మిషన్ భగీరథ నీరు, బోరుబావినీరుకు ఉన్న వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు పరిశోధనాత్మకంగా వివరించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారుగ్రామాలలో ప్రజలతో మమేకమై ఉండే చిన్న ఉద్యోగస్తులైన సహాయకులపైనే పని భారం ఎక్కువగా ఉంటుందని ఎక్కడ కూడా అసహనానికి గురవకుండా ప్రజల సమస్యల నివృత్తి చేస్తూ రక్షిత మంచినీటిని అందజేయాలని ఎమ్మెల్యే సూచించారు ఈ సందర్భంగా నాలుగు రోజుల శిక్షణలో పాల్గొన్న గ్రామం మంచినీటి సహాయకులకు ప్రశంసా పత్రాలను అందజేశారు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీల అమలులో గల మహాలక్ష్మి పథకంలోని రాయితీ సిలిండర్లకు సంబంధించిన పత్రాలను మహిళలకు అందజేశారు మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోందని అందులో భాగంగానే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళా సంఘాల సభ్యురాళ్లకే పాఠశాలల్లోని విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు తయారు చేయడం, మహిళా సంఘాల ఆధ్వర్యంలోని ఆర్టీసీ బస్సులు కొనుగోలు, పావలా వడ్డీ రుణాలు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇల్లు లేని నిరుపేదలకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈకార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ మహేష్ మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ మండలాధ్యక్షుడు రవి కిరణ్ ఈ ఈ మేఘారెడ్డి డిఈ హరీష్ ఎంపీడీవో అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దళిత జాతి ముద్దుబిడ్డ "కాకా"

**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**



దళిత బిడ్డగా పుట్టి దేశంలోనే అత్యున్నత వ్యక్తిగా తన రాజకీయ ప్రయాణం సాగించిన వ్యక్తి జి. వెంకటస్వామి అని దుమ్ముగూడెం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి అన్నారు. శనివారం తెలంగాణ ప్రముఖులు జి. వెంకటస్వామి (కాక)జన్మదిన వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణవేణి కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కళాశాల సీనియర్ తెలుగు అధ్యాపకులు వర రాజు మాట్లాడుతూ రాజకీయ రంగంలో ముద్దుగా 'కాక' అని పిలుచుకునే వెంకటస్వామి రాజకీయ ప్రస్థానం ఆయన చేపట్టిన పదవులు దళిత జాతికి ఆయన చేసిన సేవలు విద్యార్థులకు వివరించారు. తదుపరి ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...బాసటగా నిలుస్తా...

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు





ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :
ఓదెల మండలం, పొత్కపల్లి గ్రామంలో శనివారం రోజున కోటి రూపాయలకు పైగా నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం మరియు గోదాంను కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు మరియు సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం పోత్కపల్లి వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..తాను రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా ధాన్యం కొనుగోలు విషయంలో ఇలాంటి తరుగు లేకుండా రైతులకు న్యాయం జరిగేలా చేశానని ఇకముందు కూడా ఆవిధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన రుణమాఫీ ఒక చరిత్రగా మిగిలిపోతుందని రుణమాఫీ కానీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవడం జరిగిందని ఇకముందు కూడా ఇసుక రవాణా కాకుండా తాను ముందు ఉంటానని పేర్కొన్నారు. మండలంలోని ఓదెల, కొలనూరు, కనగర్తి, గుంపుల గ్రామాలలో గోదాముల నిర్మాణానికి తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అట్టి నిర్మాణాలకు ఆయా గ్రామాల్లో వెంటనే ప్రభుత్వ భూమిని గుర్తించి సూచించాలని ఎమ్మెల్యే తహసీల్దార్ ని ఆదేశించడం జరిగింది. అలాగే కళ్యాణ లక్ష్మి చెక్కులను కూడా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల , స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్యతో పాటు సింగల్ విండో సెక్రెటరీ అంజిరెడ్డి, తహసీల్దార్ యాకన్న ఎంపీడీవో తిరుపతి, మరియు ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి , సుల్తానాబాద్ మాజీ సింగల్ విండో పాలకవర్గంతో పాటు పలువురు పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ప్రజా గొంతుక**

**బచ్చన్నపేట మండలం**



నిండు అసెంబ్లీలో దేశంలో మేమే ముందు వర్గీకరణను అమలు చేస్తామని, ఆర్డినెన్స్ తీసుకొచ్చైన అన్ని నోటిఫికేషన్లలో వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామక ప్రక్రియ చేపడుతామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటను తప్పి ద్రోహం చేశాడు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి మండల ఇన్చార్జి పాకాల కుమారస్వామి మాదిగ సభాధ్యక్షు వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ హాజరై మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి తియ్యని మాటలు మాట్లాడుతూ మాదిగలు, ఉపకులాల ప్రజలకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలను మాలలకు దోచిపెడుతూ వర్గీకరణను విస్మరించి ప్రకటనలు చేస్తూ మాదిగలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారుసుప్రీం తీర్పును ధిక్కరించేలా వచ్చిన నోటిఫికేషన్లలో వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు కుట్రలు చేస్తున్నారనీ, మాలల లాబియింగ్కు భయపడి డీస్సీ 11,062 పోస్టుల్లో ఎస్సీ జాబితాలో మాదిగలకు న్యాయబద్ధంగా వచ్చే వాటాను రాకుండా దగకు గురిచేస్తున్నారని అన్నారు ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న ఉద్యోగ నియామక ప్రక్రియ ఆపి, ఎస్సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని, మాదిగలు, ఉపకులాలు అన్యాయానికి గురికాకుండా చూడాలని అన్నారుడీఎస్సినే కాదు గ్రూప్ 1, 2 స్టాఫ్ నర్స్ ఇలా అనేక నోటిఫికేషన్లు, విద్య రంగంలో పలు అడ్మిషన్ల నియామక ప్రక్రియ ముందున్నందున ఇదివరకు ఇచ్చిన, ఇప్పుడూ ఇయ్యబోతున్న అన్నింటిలో ఎస్సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని లేకపోతే 30 ఏండ్ల పోరాటాల ద్వారా సాధించుకున్న విజయాన్ని మాదిగల ధరి చేరకుండా చేస్తున్న ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధమవుతారని హెచ్చరించారుఎస్సి వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు చేస్తున్న చర్యలను ఖండిస్తూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు, ఉపకులాలకు చేస్తున్న మోసాన్ని నిరసిస్తూ అక్టోబర్ 9న తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలను చేపడుతున్నామని, ఈ ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరారుజిల్లా అంబేద్కర్ విగ్రహాల వద్ద నుండి కలెక్టరేట్ కార్యాలయాల వరకు చేసేఈనిరసన ప్రదర్శనలో యువకులు, విద్యార్థులు, మాదిగలు, ఉప కులాల ప్రజలు పెద్దయెత్తున పాల్గొని ప్రభుత్వం చేసే దగాను, మాటల్లో మభ్యపెట్టి, ఆచరణలో చేస్తున్న కుట్రలను, నమ్మించి నయవంచనకు గురిచేసి చేసే మోసపు విధానాలను పోరాటాల ద్వారానే ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు గువ్వల రవి మాదిగ, నిర్మల భాస్కర్ మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, నల్ల అంజయ్య మాదిగ, అల్వాల అనిల్ కుమార్ మాదిగ, రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :
మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన (కాక) జి.వెంకట స్వామి జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు కాకా వెంకట స్వామి జీవితంలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు.కాకా వెంకట్ స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించిన కాకా వెంకట స్వామి పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ సృష్టి పై ప్రత్యేక దృష్టి సారించాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మహిళా సంఘాలు తమ రుణాలను సకాలంలో చెల్లించాలి**





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:
జిల్లాలోని మహిళా సంఘాలు ఆదాయం సృష్టించే కార్యక్రమాల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి ఎంపీడీవో ప్రాంగణంలోనీ జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించిన సమావేశం లో పాల్గోన్నారు . మహిళా సంఘాలకు అందిస్తున్న స్వశక్తి రుణాలు, రుణాల రికవరీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు, మహిళా సంఘాలకు ఉన్న సమస్యలు మొదలగు అంశాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని మహిళా సంఘాలు వారికి అందించిన స్వశక్తి బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లింపులు చేయాలని, ఎన్.పి.ఏ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్సూచించారు.మహిళా సంఘాలు తమకు అందుతున్న బ్యాంకు లింకేజీ రుణాలను వినియోగించుకుంటూ ఆదాయం సృష్టించే కార్యక్రమాలు అమలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పెట్రోల్ బంక్, కళ్యాణ మండపం నిర్వహణ మొదలగు వివిధ ఆదాయం సృష్టించే కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టడం పై కలెక్టర్ చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు అందించే బ్యాంకు రుణాలను వినియోగించుకుంటూ వాణిజ్య వ్యాపార రంగాల్లో మహిళలు వృద్ధి సాధించాలని ప్రభుత్వం సంకల్పించి ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ కోరారు. జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మహిళా సమాఖ్య కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ ,టాయిలెట్స్ మరమ్మత్తులు ,నూతన టాయిలెట్ నిర్మాణం మొదలగు ప్రతిపాదనలు అందించాలని వాటిని వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి కోమల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన జర్నలిస్టులు.

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం:**
బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై హమీద్ ను శనివారం జర్నలిస్ట్ లు కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ... ప్రజలకు అధికారులు వారధిగా జర్నలిస్టులు పని చేయాలన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్(రి. నెంబర్272/2023) అధ్యక్షుడు జంగిలి సాయి బాబా, చింతల మధు కృష్ణ, ఉపాధ్యక్షులు చింతల రాజిరెడ్డి, కార్తిక్ పాల్గొన్నారు.



# గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:**




గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి గ్రామ పంచాయతీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 10 లోపు పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ పరిధిలోకి లే ఔట్లు వస్తున్నాయో లేదో నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎల్.ఆర్.ఎస్ సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లను పలు మార్లు దరఖాస్తుదారులకు ఫోన్ చేసినప్పటికీ సమర్పించని దరఖాస్తులను షార్ట్ ఫాల్ పెట్టి రివర్ట్ చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని, అక్టోబర్ నెలాఖరు వరకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పన్ను వసూలు చేయాలని కలెక్టర్ పంచాయతి కార్యదర్శులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం చేపట్టాల్సిన ప్రాధాన్యత పనుల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, అక్టోబర్ నెలాఖరు వరకు సెగ్రిగేషన్ షెడ్ల పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలోని మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు ప్రతి నెలా అందేలా చూడాలని అన్నారు. పంచాయతీలలో వ్యాపారం నిర్వహించే వారు ట్రేడ్ లైసెన్సులు పొందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవో లు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.